RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 254 పేజీలు - 08 బుధవారం 06 ఆగస్టు 2025

## కాళేశ్వరంపై సిబిఐ విచారణను
# పట్టించుకోని కాంగ్రెస్

### బిజెపి తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు



**తొలి అక్షరం/పెద్దపల్లి,ఆగస్టు 5:** కాళేశ్వరం నివేదిక లీకులను పట్టించుకోమని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు తెలిపారు. అసెంబ్లీలో కాళేశ్వరం నివేదిక పెట్టిన తర్వాతే స్పందిస్తామని, కాళేశ్వరం నివేదిక ప్రభుత్వానిదా..కాంగ్రెస్‌దా అని చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. మొదటి నుంచి కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని బిజెపి చెబుతుంద న్నారు. సిబిఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కానీ దీనిపై కాంగ్రెస్ వెనకడుగు వేసిందన్నారు. నిజాయితీగా,చిత్తశుద్ధితో విచారణ జరగాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు.బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని, బిసి జాబితా లో ముస్లింలను కలపొద్దని కాంగ్రెస్ ను కోరారు. కాంగ్రెస్ కు బిసిలపై ప్రేమ ఉంటే మహేశ్వర్ గౌడ్ ముఖ్యమంత్రిని చేయాలని రాంచందర్ రావు పలుమార్లు డిమాండ్ చేసిన విషయం తెలిసిందే.





## ఉత్తరాఖండ్‌లో ఆకస్మిక
# వరదలు

### ధరాలి గ్రామంపై విరుచుకుపడ్డ వరద
### జలప్రవాహానికి నలుగురు మృతి
### వెంటనే రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు
### సిఎం పుష్కర్ సింగ్ ధామితో ప్రధాని, హోంమంత్రి ఆరా

2లో

## తెలంగాణ స్థానికతపై
# సుప్రీంలో విచారణ



### రెండేళ్లు బయట ఉన్నంత మాత్రాన స్థానికేతరుడా?
### ప్రభుత్వ తీరును ప్రశ్నించిన చీఫ్ జస్టిస్ గవాయ్
### తీర్పును రిజర్వ్ చేసిన ధర్మాసనం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 05:** తెలంగాణ స్థానికత వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ ముగిసంది. దీనిపై తీర్పును ధర్మాసనం రిజర్వ్ చేసింది. పదో తరగతి తర్వాత రెండేళ్లు బయట ఉంటే స్థానికత వర్తించదన్న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులపై పలువురు విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు. విద్యార్థుల పిటిషన్‌పై విచారించి.. తగిన నిబంధనలు రూపొందించాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది. స్థానికత అంటే ఏమిటి? ఎవరు దీని పరిధిలోకి వస్తారు? అందుకు ఉన్న పరిమితులపై మార్గదర్శకాలు జారీ చేయాలని హైకోర్టు తీర్పులో పేర్కొంది. దీంతో హైకోర్టు తీర్పును విద్యార్థులు సుప్రీంలో సవాల్ చేశారు. ఈ పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది.రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు మిగతా2లో...

## రాజ్యసభలో సిఐఎస్ఎఫ్
# సిబ్బంది రాక

### అధికార పార్టీ తీరుపై మండిపడ్డ సభ్యులు
### గందరగోళం మధ్య తొలుత వాయిదా
### అమిత్ షా కనుసన్నల్లో నడుస్తోందన్న ఖర్గే



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 05:** రాజ్యసభ జరుగుతున్న తీరుపై విపక్ష నేత మల్లికార్జున ఖర్గే ఆగ్ర హం వ్యక్తం చేశారు. కేవలం అమిత్ షా కనుసన్నల్లో సభను నడుపుతున్నారని మండిపడ్డారు. మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు మిగతా2లో...



## కాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూత

2లో

## మరిన్ని సుంకాలు పెంచుతాం


- భారత్‌కు ట్రంప్ హెచ్చరికలు



2లో

## కాళేశ్వరం కక్షసాధింపు
# కమిషన్

### కెసిఆర్‌ను ఇబ్బంది పెట్టే లక్ష్యంతో విచారణ
### అసెంబ్లీలో చర్చకు పెడితే ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతాం
### తుమ్మడిహట్టి వద్ద నీళ్లు లేవని కేంద్రమే చెప్పింది
### తెలంగాణ భవన్‌లో హరీష్ రావు ప్రజెంటేషన్
### ఇదంతా కుట్రల నివేదిక అని కొట్టి పారేసిన హరీష్ రావు



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు5:** కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన తాజా నివేదికను మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. గత 20 నెలలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేసి రాజకీయ కక్షలు సాధించేందుకే కమిషన్‌లను ఏర్పాటు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. డబ్బులు దంచుకోవడానికీ, ప్రతి పక్షాలపై కేసులు పెట్టడానికీ ఈ కమిషన్‌లు సాధ నంగా మారాయని అన్నారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన సందర్భంగా హరీష్ రావు మిగతా2లో...

## ఇవిఎంలపై విశ్వసనీయత
# పోయింది


- బ్యాలెట్ పేపర్ ద్వారానే ఎన్నికలు జరపండి
- బీహార్‌తో దీనిని ప్రారంభించండి
- కేంద్ర ఎన్నికల సంఘంతో భేటీలో బిఆర్ఎస్ డిమాండ్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 05:** భార తదేశంలో ఇకపైన జరిగే ప్రతి ఎన్నిక బ్యాలెట్ పేపర్ విధానంలోనే జరగా లని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు . బ్యాలెట్ విధానాన్ని బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే ప్రవేశపె ట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కేటీఆర్ కోరారు. ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ఆహ్వానం మేరకు బిఆర్ ఎస్ నేతల బృందం కేటీఆర్ నేతృత్వంలో ఈసీ అధికారులతో మిగతా2లో...

## ఆరు లైన్ల రహదారిగా
# విజయవాడ హైవే

### కేంద్రమంత్రి గడ్కరిని కలిసి కోరిన మంత్రి
### తమ్ముడికి మంత్రిపదవి ఇప్పించే స్థాయి కాదన్న కోమటిరెడ్డి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 05:** మల్కాపూర్ నుంచి విజయ వాడ వరకు రహదారిని 4 వరుసల నుంచి 6 వరుసలుగా విస్తరించడంతో పాటు- సర్వీస్ రోడ్లను నిర్మించాలని కేంద్ర గడ్కరీని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికోరారు. కేంద్ర మంత్రి గడ్కరీతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమావేశ మయ్యారు. వచ్చే వారం ప్రధాన మంత్రితో సమావేశం అవనున్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జాతీయ రహదారుల మంజూరీపై గడ్కరీతో సుదీర్ఘంగా చర్చించారు. మంత్రితోపాటు తెలంగాణ మిగతా2లో...

## ఆగస్టులో పెరగనున్న
# యూరియా వినియోగం

### మరో 3 లక్షల మెట్రిక్ టన్నులయూరియా అవసరం
### వెంటనే విడుదల చేయాలని కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్5:** రాష్ట్రంలో ఆగస్టు నెలలో యూరియా వినియోగం ఎక్కువగా ఉంటుందని, దానిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రానికి తగినంత యూరియా సరఫరా చేయా లని కేంద్రానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ నెలలో ధాన్యం, పత్తి, మక్క వంటి పంటలకు యూరియాను పైపాటు-గా వాడుతారని, ఇలాంటి పరిస్థితులలో యూరియా సరఫరాలో ఎలాంటి ఆలస్యం తలెత్తిన పంటల దిగుబడులపై తీవ్రమైన ప్రభావం పడే అవకాశముందని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 1.09 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయ న్నారు. అయితే, ఆగస్టు నెలలో పంటల అత్యధిక యూరియా వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని కనీసం 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతోందని అంచనా వేయడం జరిగిందని అన్నారు. గత ఏప్రిల్ 1వ తేదీ నుండి జూలై 31వ తేదీ వరకు రాష్ట్రానికి 6.60 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు కేవలం 4.51 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా మిగతా2లో...

## బిఆర్ఎస్ అవినీతికి కాళేశ్వరం
# పెద్ద ఉదాహరణ

### అన్ని విషయాలు అసెంబ్లీలో పెట్టి చర్చిస్తాం
### బుకాయింపు రాజకీయాలు చేస్తే ప్రజలు ఊరుకోరు
### మంత్రి పొంగులేటి ఘాటు హెచ్చరిక



**తొలి అక్షరం/ఖమ్మం,ఆగస్టు 5:** కాళేశ్వరం ప్రాజెక్టుకు గత కేబినెట్ అనుమతులు ఉన్నాయ నడం అవాస్తవం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అవినీతికి ఈ ప్రాజెక్ట్ పెద్ద ఉదాహరణ అని అన్నారు. బిఆర్ఎస్ నేతలు ఇంకెంతకాలం ప్రజలను మభ్య పెడతారని అన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడు తూ.. మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ఏం చేశారన్నది కమిషన్ నివేదికలో స్పష్టంగా ఉందని తెలియజేశారు. బిఆర్ఎస్ నేతలు కంగారుపడొద్దని అన్ని వివరాలు అసెంబ్లీ ముందు ఉంచుతామని చెప్పారు. కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చ తర్వాత నిర్ణయం తీసుకుంటామని సూచించారు. కాళేశ్వరం పేరుతో కెసిఆర్ డబ్బు దోచుకున్నారని ముందే చెప్పామని అన్నారు. పిసి ఘోష్ మిగతా2లో...

# తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ

(మొదటి పేజీ తరువాయి)

వినిపించారు. రెండేళ్లు బయట ప్రాంతంలో చదువుకోవడానికి వెళితే తప్పేంటని విచారణ సందర్భంగా సీజేఐ ప్రశ్నించారు. పదేళ్లు స్థానికంగా ఉండి.. రెండేళ్లు బయటకు వెళితే స్థానికత ఎలా కోల్పోతారని ప్రశ్నించారు. 2014లో నిబంధనలు తీసుకొచ్చారు.. అప్పుడు ఈ రెండు, నాలుగేళ్ల సమయం గురించి అందులో ప్రస్తావించారా అని ధర్మాసనం ప్రశ్నించింది. 2024లో తీసుకొచ్చిన నిబంధనను 2028కి వర్తింపజేస్తే సరిపోతుందని సీజేఐ ధర్మాసనం అభిప్రాయపడింది. స్థానికత నిబంధనల కారణంగా తెలంగాణ విద్యార్థుల హక్కులకు అన్యాయం జరగకూడదని వాదనల సందర్భంగా సీజేఐ అభిప్రాయం వ్యక్తం చేశారు. కోటా, దుబాయ్ లాంటి ప్రాంతాలకు చదువుకోవడానికి వెళ్లిన విద్యార్థులకు స్థానికత వర్తించదంటే ఎలా? ఒక విద్యార్థి తెలంగాణలో పుట్టి పెరిగి.. రెండేళ్లు బయట చదువుకున్నంత మాత్రాన కోటా వర్తించదంటే ఎలా? ప్రతి విద్యార్థి 371డి అధికరణం గురించి తెలుసు కోవాలన్నట్టుగా మీ వాదనలు ఉన్నాయి. నిరక్ష రాస్యులైన తల్లిదండ్రులు ఉంటే.. 8వ తరగతిలోనే రాజ్యాంగం గురించి తెలుసుకోవాలన్న విధంగా మీ వాదనలు ఉన్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పలు రాష్ట్రాల్లోస్థానిక వ్యవహారం పలు విధాలుగా ఉందని రాష్ట్రప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ అన్నారు. పలు రాష్ట్రాల్లో స్థానికత వ్యవహారం పలు విధాలుగా ఉందన్న రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ. అస్సాంలో 7 సంవత్సరాల నిబంధన ఉందని గుర్తు చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో పేద, మధ్యతరగతి వాళ్లకు జరుగుతున్న ఉపయోగాన్ని విస్తృత కోణం నుంచి చూడాలని, అందుకు తగిన విధంగా నిర్ణయం తీసుకోవాలని సింఘ్వీ కోరారు. వాదనల అనంతరం తీర్పు రిజర్వు చేస్తున్నట్టు సీజేఐ జస్టిస్ గవాయ్ ధర్మాసనం తెలిపింది.

# కాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూత

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 05:** జమ్మూకశ్మీర్ (మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూశారు. అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన మంగళవారం మృతి చెందినట్లు- సన్నిహిత వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల ఆయన నివాసాల్లో సోదాలు జరిపి, సీబీఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో అస్వస్థతకు గురైన సత్యపాల్ మాలిక్ ఆస్పత్రిలో చేరినట్లు తెలుస్తోంది. ఆగస్టు 23, 2018 నుంచి అక్టోబర్ 30, 2019 వరకు జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా సత్యపాల్ మాలిక్ పనిచేశారు. ఆ సమయంలో ఓ పవర్ ప్రాజెక్ట్ టెండర్ల ప్రక్రియలో అవినీతి జరిగిందని ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ కేసులో మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్‌పై సీబీఐ ఛార్జిషీటు దాఖలు చేసింది. తాజాగా ఆయన నివాసాల్లో సోదాలు జరిపిన సీబీఐ.. మరో ఐదుగురి పేర్లను ఛార్జిషీటులో పేర్కొంది. దీనిపై 'ఎక్స్' వేదికగా స్పందించిన ఆయన.. ప్రస్తుతం తాను ఆసుపత్రిలో ఉన్నానని, ఎవరితో మాట్లాడే పరిస్థితిలో లేనన్నారు. అనేకమంది శ్రేయోభిలాషుల నుంచి ఫోన్లు వస్తున్నాయని, వాళ్లతో మాట్లాడలేకపోతున్నానని పేర్కొన్నారు.

# మరిన్ని సుంకాలు పెంచుతాం:భారత్‌కు ట్రంప్ హెచ్చరికలు

**తొలి అక్షరం/వాషింగ్టన్,ఆగస్టు 5:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆగస్టు 1వ తేదీ నుంచి ట్రంప్ విధించిన 25 శాతం సుంకాల నిర్ణయం అమలులోకి వచ్చింది. 6వ తేదీ నుంచి భారతీయ సరుకులపై ఈ సుంకాల వసూళ్లు ఆరంభం అవుతాయి. అయితే మరోసారి ట్రంప్ సుంకాల పెంపు విషయంలో మరోసారి కఠిన నిర్ణయం తీసుకున్నారు. రానున్న 24 గంటల్లో భారత్‌పై సుంకాలను గణనీయంగా పెంచుతామని ఓ అంతర్జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ తెలిపారు. ఆమెరికాకు భారత్ మంచి వాణిజ్య భాగస్వామి కాదని అన్నారు. అమెరికాతో భారత్ పెద్ద ఎత్తున వ్యాపారం నిర్వహిస్తుంది.. కానీ, అమెరికా మాత్రం భారత్‌తో వ్యాపారం చేయదని స్పష్టం చేశారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తోందని.. తద్వారా ఉక్రెయిన్ యుద్ధానికి ఆజ్యం పోస్తోందని ఆక్రోశాన్ని వెళ్లగక్కారు.

# ఇవిఎంలపై విశ్వసనీయత పోయింది

(మొదటి పేజీ తరువాయి)

సమావేశం అయింది. దేశంలో ఎన్నికల వ్యవస్థ, నూతన సంస్కరణలు, ఎన్నికల నియమావళి వంటి అంశాలపై కేంద్ర ఎన్నికల సంఘం దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహి స్తుంది. అందులో భాగంగానే టిఆర్ఎస్ పార్టీని సమావేశానికి ఆహ్వానించింది. కేంద్ర ఎన్నికల సంఘంతో జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ బృందం పలు కీలక అంశాలను ప్రస్తావించింది. ముఖ్యంగా ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలు బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహిస్తున్నాయని గుర్తుచేసింది.. భారత్ లో ఈవీఎంల ద్వారా జరుగుతున్న ఎన్నికల పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్న పరిస్థితుల్లో, ఈవీఎంలను పక్కనపెట్టి బ్యాలెట్ విధానాన్ని తీసుకురావాలని కోరారు. నవంబర్ లో జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే బ్యాలెట్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరినట్లు- కేటీ-ఆర్ తెలిపారు. అంతేకాదు ఎన్నికలు వస్తే చాలు రాజకీయ పార్టీలు అడ్డగోలు వాగ్దానాలు చేస్తున్నాయని, వాటిని అధికారంలోకి వచ్చాక అమలు చేయకపోతే చర్యలు కూడా తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని బిఆర్ఎస్ కోరింది. మరోపక్క బీహార్ లో జరిగిన ఓట్ల జాబితా సమగ్ర సర్వేపై కూడా కేంద్ర ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించినట్టు- తెలిపారు. ముఖ్యంగా ఓట్లు- తొలగించేటటువంటి ప్రక్రియను బూత్ స్థాయి నుంచి అన్ని రాజకీయ పార్టీలను అఖిల పక్షంగా ఏర్పాటు- చేసి పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అనర్హుడికి ఒక ఓటు- వచ్చినా సరే, ఏ ఒక్క అర్హుడు కూడా ఓటు- కోల్పో వద్దన్నారు కేటీ-ఆర్. ఎన్నికల గుర్తులు నుంచి తమ పార్టీ సింబల్ అయిన కార్ గుర్తును పోలి ఉన్న గుర్తులను తక్షణమే తొలగించాలని.. గతంలో జరిగి న పలు ఎన్నికల్లో పోలివున్న గుర్తులవల్ల తమ పార్టీ అభ్యర్థులు నష్టపోయారని కేటీఆర్ గుర్తు చేశారు..

# ఆరు లైన్ల రహదారిగా విజయవాడ హైవే

(మొదటి పేజీ తరువాయి)



ఎంపీలు పాల్గొన్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణం గురించి ప్రయత్నాలు చేస్తున్నాం.. ప్లాన్స్ జరుగుతున్నాయన్నారు. పటౌడీ హౌస్ లో రెండు నెలల్లో పనులు మొదలు పెట్టాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఢిల్లీలో అనుమతుల కోసం కొంత ఆలస్యం అవుతోందన్నారు. రాజగోపాల్ రెడ్డి ఎపిసోడ్ పై మంత్రి స్పందించారు. నేను మా సోదరుడికి మంత్రి పదవి ఇప్పించే స్టేజ్ లో లేను. కేంద్ర పెద్దలు మాటిచ్చిన విషయం నాకు తెలియదు. నా చేతుల్లో ఏం లేదు. అధిష్టానం, ముఖ్యమంత్రి మంత్రి పదవుల విషయంలో నిర్ణయాలు తీసుకుంటారు. నేను ఢిల్లీకి రాలేదు. మంత్రి పదవి అడగలేదు అని స్పష్టం చేశారు. తెలుగు సినీ పరిశ్రమలో కార్మికుల 30శాతం వేతన పెంపు డిమాండ్‌తో జరుగుతున్న సమ్మె వివాదంపై కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రముఖ నిర్మాత దిల్ రాజుకు బాధ్యతలు అప్పగించినట్లు- ఆయన తెలిపారు. కార్మికుల డిమాండ్లపై చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన సూచించారు. కార్మికులకు జీతాలు పెంచాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్‌లో బతకాలంటే జీతాలు పెరగాలి. ఢిల్లీ పర్యటన తర్వాత నేను కార్మికులతో నేరుగా మాట్లాడతాను. ఈ అంశాలన్నిటినీ దిల్ రాజుకు అప్పగించాము. ఆయన ప్రొడ్యూసర్ కౌన్సిల్‌తో చర్చలు జరుపుతున్నారుని వెల్లడించారు. ఆయన మరింత మాట్లాడుతూ, 'పాన్ ఇండియా సినిమాలు తీస్తున్నారు. టికెట్ ధరలు పెంచేందుకు మేము అనుమతులు ఇస్తున్నాము. కాబట్టి, కార్మికులు అడుగుతున్న డిమాండ్లపై చర్చించి, నిర్మాతలు తగిన నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు.

# ఉత్తరాఖండ్‌లో ఆకస్మిక వరదలు

- ధరాలి గ్రామంపై విరుచుకుపడ్డ వరద
- జలప్రవాహానికి నలుగురు మృతి
- వెంటనే రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు
- సిఎం పుష్కర్ సింగ్ ధామితో ప్రధాని, హోంమంత్రి ఆరా



**తొలి అక్షరం/డెహ్రాడూన్, ఆగస్టు 05:** ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. ఇక్కడి ధరాలీ గ్రామంపై జల ప్రవాహం విరుచుకుపడింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు నలుగురు మృతి చెందినట్లు సమాచారం. దాదా పు 50 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకుని ఉంటారని, 20-25 హోటళ్లు, నివాసాలు కొట్టుకుపోయి ఉండొచ్చని స్థానికులు పేర్కొంటు-న్నారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. కుంభవృష్టి కారణంగా ఎగువ ప్రాంతమైన ఖీర్‌గఢ్ నుంచి మెరుపు వరదలు సంభవించి నట్లు సమాచారం. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఎస్‌డీఆర్ఎఫ్ రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యల కోసం ఉత్తరాఖండ్ ప్రభుత్వం భారత సైన్యాన్ని అప్రమత్తం చేసింది. ఎన్డీఆర్ఎఫ్, ఐటీబీపీ బృందాలు ఘటనా స్థలానికి బయల్దేరి రంగంలోకి దిగినట్లు- సమాచారం.ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి దిగ్భాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యల విషయంలో సీనియర్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు- వెల్లడించారు. ఉత్తరకాశీ ప్రాంతంలోని ధరాలీలో కుండపోత వర్షాల వల్ల భారీ నష్టం జరిగిందనే వార్త చాలా బాధాకరమన్నారు. ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, జిల్లా యంత్రాంగం, సంబంధిత అధికార బృందాలు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యల్లో నిమగ్నమై పనిచేస్తున్నాయని తెలిపారు. ధరాలీ గ్రామం సమీపంలోని ఖీర్‌గఢ్ నదీ పరివాహక ప్రదేశంలో భారీ వర్షం కారణంగా నీరు నిలిచింది. ఇది ఒక్కసారిగా ధరాలీ మార్కెట్ ప్రదేశంపై విరుచుకుపడింది. ఆగస్టు 10వ తేదీ వరకు ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరించింది. తాజాగా చోటు-చేసుకున్న మెరుపు వరదల్లో 20 నుంచి 25 హోటళ్లు, హోమ్‌స్టేలు కొట్టు-కుపోయాయి.అతి తక్కువ సమయంలో అత్యంత తీవ్రమైన వర్షపాతం నమోదు కావడాన్ని క్లౌడ్ బరస్ట్ అంటారు. ముఖ్యంగా గంటలోపు 20 నుంచి 30 కిలోమీటర్ల పరిధిలో 10 సెంటీ-మీటర్లకు పైగా వర్షం కురిస్తే దానిని క్లౌడ్ బరస్ట్‌గా పేర్కొంటు-ంటారు. ఇక 5 సెంటీ-మీటర్ల కంటే తక్కువ ఉంటే వాటిని మినీ క్లౌడ్ బరస్ట్‌గా పేర్కొంటాం. ఇటు-వంటి వర్షాలు సాధారణంగా పర్వతాలు, కొండ ప్రదేశాల్లో కురుస్తుంటాయి. ముఖ్యంగా హిమాలయాల్లో తరచూ వీటిని చూడొచ్చు. భారీ ప్రాణ, ఆస్తి నష్టాలకు దారితీసే ఈ క్లౌడ్‌బరస్ట్‌లు గతంలోనూ చోటు చేసుకొన్నాయి.

# రాజ్యసభలో సిఐఎస్‌ఎఫ్ సిబ్బంది రాక

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. పార్లమెంట్ ఉభయసభల్లోనూ ప్రభుత్వ కార్యకలాపాలను నిర్వహిస్తుండడం, ప్రతిపక్షాల గొంతులను అణచివేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇంతకు ముందు ఛైర్మన్ స్థానంలో ఉన్నవారు ప్రతిపక్షాలు ప్రశ్నలు అడగడం కూడా సమావేశాల్లో భాగమే అని భావించేవారన్నారు. కానీ ప్రస్తుతం సభల్లో మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వకుండా తమ ప్రజాస్వామ్య హక్కులను హరిస్తున్నారంటూ మండిపడ్డారు. హోంమంత్రి అమిత్‌షా సూచనల ప్రకారం సభలో నడుచుకుంటు న్నారని.. అసలు సభను నడిపిస్తున్నది మీరా లేక అమిత్ షా నా? అని డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్‌ను ఖర్గే ప్రశ్నించారు. ఖర్గే వ్యాఖ్యలపై హరివంశ్ నారాయణ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధ్యక్షుడు తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు సీఐఎస్ఎఫ్ సిబ్బందిని సభలోకి తీసుకువచ్చారని.. వారు ప్రతిపక్ష నేతలను తమ ప్రజాస్వామ్య హక్కులు వినియోగించుకోకుండా నిరోధిస్తున్నారని ఆరోపిస్తూ ప్రతిపక్ష నేతలు రాజ్యసభలో గందరగోళం సృష్టించారు. వారి వాదనను హరివంశ్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు తోసిపుచ్చారు. ప్రతిపక్ష నేతలు సభను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని రిజిజు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రాజ్యసభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. రాజ్యసభలో సీఐఎస్ఎఫ్ సిబ్బందిని మోహరించారని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై కేంద్రమంత్రి జేపీ నడ్డా తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. పార్లమెంట్ సమావేశాల్లో ప్రతిపక్షాలు ఎలా వ్యవహరించాలనే విషయాన్ని తాను చాలాసార్లు ఈ వ్యక్తులకు చెప్పినప్పటికీ వారు తమ తీరు మార్చుకోవట్లేదని మండిపడ్డారు. తాను దాదాపు 40 ఏళ్లకు పైగా ప్రతిపక్షంలో ఉన్నానని.. ప్రతిపక్ష స్థానాల్లో ఉన్న నేతలు ఎలా ప్రవర్తించాలో నేర్చుకోవాలంటే తన దగ్గర ట్యూషన్ చెప్పించుకోవాలని విపక్ష నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఎందుకంటే వారు ఆ స్థానంలో కేవలం పదేళ్లు మాత్రమే ఉన్నారని మరో 40 ఏళ్లు అక్కడే ఉండాలి కాబట్టి ఇటువంటి విషయాలు నేర్చుకోవాలని చురకలు అంటించారు

# కాళేశ్వరం కక్షసాధింపు కమిషన్

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల ముందు ఒక రిపోర్ట్, బీఆర్ఎస్ రజతోత్సవ సభ ముందు ఒక రిపోర్ట్, స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇంకో రిపోర్ట్.. ఇవన్నీ కుట్రలో భాగం. మాకు నోటీసులు రాకముందే మీడియాకు లీకులు ఇచ్చారు. 60 పేజీల రిపోర్ట్ కుట్రతో బయట పెట్టారు. అసలు 650 పేజీల రిపోర్ట్‌ను అసెంబ్లీలో పెట్టండి, చీల్చి చెండాడుతాం అని అన్నారు. కమిషన్ ఇచ్చిన నివేదికలో కేంద్ర ప్రభుత్వాన్నే తప్పు పట్టినట్లు ఉందని హరీష్ విమర్శించారు. కమిషన్ ఒకవైపే విని ఇచ్చిన రిపోర్ట్ ఇది. ఇది ట్రాష్, బేస్‌లెస్. గతంలో ఇందిరా గాంధీ, చంద్రబాబు మీద వచ్చిన రిపోర్టులు న్యాయస్థానాల్లో నిలబడలేదు. ఇవి కూడా నిలబడవని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయని అని హరీష్ స్పష్టం చేశారు. కేసీఆర్‌ను వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నారు. కానీ నిజం ఏమిటంటే, సర్ ఆర్థర్ కాటన్‌ను ఎలా పూజిస్తారో, భవిష్యత్తులో కేసీఆర్‌ను కూడా అలాగే పూజిస్తారు. సీఎం రేవంత్‌కీ ఇది తెలుసు. అందుకే మొన్న గంధమల్ల ప్రాజెక్టుకు కొబ్బరికాయ కొట్టాడని అన్నారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టు పెట్టడమే కాంగ్రెస్ చేసిన పెద్ద తప్పు అని హరీష్ ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టు మూడు సార్లు దెబ్బతిన్నా అక్కడకు ఎన్డీఎస్ఏ వెళ్లలేదు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని కాళేశ్వరం కమిషన్ నివేదిక బయటపెట్టారు. కేసీఆర్, హరీశ్ రావును కమిషన్ పిలవదు అని మొదట అన్నారు..ఆ తర్వాత రాత్రికి రాత్రే కమిషన్ గడువు పెంచారు. పూర్తి నివేదిక బయటపెట్టి అసెంబ్లీలో చర్చ పెడితే... చీల్చి చెండాడుతాం. నచ్చిన పేరాలు లీకులు... నచ్చని నాయకుల్ని బాధ్యులు చేసినట్లు- ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం అనుమతులు ఇచ్చింది, నివేదిక నిజమైతే కేంద్ర ప్రభుత్వాన్ని, అధికారుల్ని తప్పుపట్టినట్లే. ఒక వైపే చూసి, ఒక వైపే విని, ఒక వైపే నిల్చుని ఇచ్చిన నివేదికలా కనిపిస్తోంది. నివేదిక ఒక ట్రాష్.. ఆధారాలు లేని ఆరోపణలు. ప్రాజెక్టుపై ఒక సీఎం సమీక్ష చేయడం ఆయన బాధ్యత.. రాజకీయ జోక్యం ఎలా అవుతుంది? చరిత్రలో ఇలాంటి కమిషన్లు చాలా వచ్చాయి.. రాజకీయ దురుద్దేశంతో ఇచ్చే నివేదికలు న్యాయస్థానాలు, ప్రజా క్షేత్రంలో నిలబడవు. రైతుల ప్రయోజనాలు ఫణంగా పెట్టి కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. తుమ్మిడి హట్టిని కాంగ్రెస్ ఏ ప్రాతిపదికన చేపట్టిందని ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి వద్ద 152 మీటర్లకు ఒప్పందం చేసుకొని ఉంటే రాజీనామా చేస్తానని ఉత్తమ్ కుమార్ రెడ్డికి కేసీఆర్ సవాల్ చేశారు. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసింది? ఒక్క ఎకరాకు అయినా నీళ్లు ఇచ్చారా? రెండేళ్లలో దిల్లీకి కమిషన్లు మోశారు.. ప్రతిపక్షాలపై కేసులు, కమిషన్లు తప్ప ఏమీ చేయలేదు. వచ్చే మూడేళ్లు కూడా ఈ ప్రభుత్వం చేసేది ఇదే. కాళేశ్వరంను పడావు పెట్టి బనకచర్లకు నీరు పోవాలన్నది సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన. ముమ్మాటికీ తెలంగాణకు వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టు...ఈ విషయం రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. కాళేశ్వరం కూలిందని ఓ వైపు అంటారు..మరోవైపు మూసీకి గోదావరి జలాలు తీసుకొస్తామని ఎలా చెబుతారని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# ఆగస్టులో పెరగనున్న యూరియా వినియోగం

(మొదటి పేజీ తరువాయి)

మాత్రమే జరిగిందన్నారు. ఇదే సమయంలో ఏప్రిల్ ప్రారంభం నాటి నిల్వలు కూడా వాడుకొని 5.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు విక్రయించడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆగస్టు నెలకు రాష్ట్రానికి 1.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించి, అందులో 1.31 లక్షల మెట్రిక్ టన్నులు దేశీయంగా, 0.39 లక్షల మెట్రిక్ టన్నులు దిగుమతి ద్వారా ఇవ్వాలని నిర్ణయించింది. ఇందులో దిగుమతిగా రావాల్సిన యూరియాకు సంబంధించి షిప్ మెంట్ వివరాలు ఇంకా రాలేదని మంత్రి అన్నారు. అంతేకాకుండా దేశీయ సంస్థల నుండి 11,000 మెట్రిక్ టన్నులు, ఇతరత్రా 7,000 మెట్రిక్ టన్నులు ఆగస్టులో ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, వారు సరఫరా చేయలేమని తెలియజేసినట్టు- పేర్కొన్నారు. ఎప్రిల్ నుండి జులై వరకు రాష్ట్రానికి రావాల్సిన యూరియాలో 2.10 లక్షల మెట్రిక్ టన్నులు కొరత ఏర్పడిందని, ఈ విషయంలో కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జెపి నడ్డా తక్షణ చర్యలు తీసుకోవాలని లేఖ ద్వారా కోరారు. అదేవిధంగా ఈ ఆగస్టులో సరఫరా చేయలేమని చెప్పినందువల్ల ఏర్పడిన 18,000 మెట్రిక్ టన్నుల కొరతను భర్తీ చేయాలని అన్నారు. ఆగస్టు నెలలో కేటాయించిన విధంగా రాష్ట్రానికి దిగుమతి ద్వారా అందాల్సిన 39,600 మెట్రిక్ టన్నుల యూరియాను ఈ నెల 20వ తేదీకి ముందు రాష్ట్రానికి చేరే నౌకల ద్వారా ఇవ్వాలని అన్నారు. దాంతో పాటు- ఏప్రిల్ నుండి జూలై మధ్య ఏర్పడిన 2.10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరతను కూడా ఆగస్టు నెలలో మంజూరు చేయాలని లేఖ ద్వారా అభ్యర్థించారు. రాష్ట్రంలో ప్రస్తుతం సాగు అవుతున్న పంటలకు యూరియా లభ్యత నిరవధికంగా ఉండేలా చూసేందుకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి స్పష్టం చేశారు.

# బిఆర్ఎస్ అవినీతికి కాళేశ్వరం పెద్ద ఉదాహరణ

(మొదటి పేజీ తరువాయి)

నివేదికలో అన్నీ వివరంగా ఉన్నాయని, దోచుకున్న డబ్బుతో మళ్లీ బిఆర్ఎస్ నేతలు జనంలోకి వస్తారని పేర్కొన్నారు. డబ్బు తీసుకుని బిఆర్ఎస్ చెంపలు చెళ్లుమనిపించాలని పొంగులేటి స్పష్టం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గత ప్రభుత్వం ఎంత అవినీతికి పాల్పడిందో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ద్వారా తెలిసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.కాళేశ్వరం కమిషన్ తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించిన నేపథ్యంలో మంత్రి స్పందించారు. మంగళవారం ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం మండలంలో మంత్రి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 5 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామన్నారు. రాబోయే ఏ ఎన్నికల్లో అయినా ఇందిరమ్మ ప్రభుత్వానికి అండగా ఉండాలని ప్రజలను కోరారు. ఇందిరమ్మ ప్రభు త్వంలో పేదవాడి కోసం అన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలానికి ఒక ఐటీఐ కళా శాల మంజూరు చేశామని, ప్రభుత్వ ఆసుపత్రికి ఆధునికీకరణ చేస్తున్నా మని వెల్లడిం చారు. మండల అభివృద్ధికి రూ.75 కోట్లు కేటాయించామన్నారు. పేదవా డి ఆకలి తీర్చే ఉద్దేశంతో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుం దని పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేశామని.. పేద రైతుల కోసం భూభారతి తీసుకొచ్చామన్నారు. ఏదులాపురం జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ-, 1, 59, 60వ డివిజన్లకు చెందిన 8వ తరగతి బాలికలకు మంత్రి సైకిళ్లు పంపిణీ చేశారు. పీఎస్ఆర్ ఛారిటబు ల్ ట్రస్ట్ తరుపున మంగళవారం సైకిళ్లను పంపిణీ చేశారు.

# ప్రమోషన్ పై వరంగల్‌కి వచ్చిన బ్లాక్ బక్ ఫైనాన్స్ మేనేజర్‌కి శుభాకాంక్షలు

● చిన్ననాటి మిత్రుడు సుధాకర్ కొయ్యడ తొలి అక్షరం రిపోర్టర్



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 5:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన చిన్న కోర్పుల్ గ్రామ వాస్తవ్యుడు ఆత్మకూరి శ్రీనివాస్ బ్లాక్ బక్ ఫైనాన్స్ కంపెనీలో గత కొద్ది సంవత్సరాలుగా ఖమ్మం, వైరా ప్రాంతంలో బ్లాక్ బక్ ఫైనాన్స్ మేనేజర్ గా పనిచేసి, ప్రస్తుతం వరంగల్ జిల్లా బ్లాక్ బక్ ఫైనాన్స్ మేనేజర్ గా రావడం జరిగింది. కావున తమ ఆప్తమిత్రులు చిన్ననాటి స్నేహితులు ఆత్మకూరి శ్రీనివాస్ కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లింగాల మల్లేష్, కొయ్యడ సుధాకర్ తొలి అక్షరం రిపోర్టర్ నెక్కొండ మండలం, బొడ్డుపల్లి సత్యనారాయణ ( సతీష్ ) హనుమాన్ రేడియం ఫ్లెక్స్ ప్రింట్ నెక్కొండ, కందుల జీవన్ కుమార్, గూగులోత్ శేఖర్, పులి రాంబాబు, చినూరు స్వామి, కాగు రమేష్,కొయ్యడ ఐలయ్య, బొడ్డుపల్లి సమ్మయ్య, బొడ్డుపల్లి వీరన్న, రాకం రవి, మరియు తిరుమల, రజిత, శ్రీవాణి, జ్యోతి, శైలజ,ముంతాజ్ బేగం, లక్ష్మీకాంత, శాంత, నాగేశ్వరి, శోభ లు శుభాకాంక్షలు తెలియజేశారు.

# షాద్ నగర్‌లో ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

● పదకొండు కేసుల్లో నిందితుడు ● నాలుగు వాహనాలు స్వాధీనం

● మీడియాకు వివరాలు వెల్లడించిన షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ



**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 05:** ఇండ్లు, దుకాణాల ముందు తాళాలు వేసి ఉన్న ద్విచక్ర వాహనాలను టార్గెట్ గా చేసుకుని ఎవరు చూడని సమయంలో వాటిని దొంగిలిస్తున్న దొంగను షాద్ నగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమండ్ కు తరలించారు. షాద్ నగర్ ఏసిపి లక్ష్మీ నారాయణ వెల్లడించిన వివరాల ప్రకారం కొందుర్గు మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన నర్సింలు జూన్ 19న తన స్పెండర్ బైక్ ను షాద్ నగర్ పట్టణ బస్టాండ్ కొరియర్ ఆఫీస్ పక్కన పార్క్ చేశాడు. తిరిగి జూన్ 21న వచ్చి చూడగా తన ద్విచక్ర వాహనం కనిపించకపోవడంతో అదే రోజు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించిన పోలీసులు ఆగస్టు 4న సాంకేతిక ఆధారాల సహాయంతో కొత్తూరు మండలం ఇనుములనర్వ గ్రామానికి చెందిన నిందితుడు కొర్ర వినోద్ ను అదుపులోనికి తీసుకున్నారు. నిందితుడు ఇండ్లు, దుకాణాల ముందు తాళాలు వేసి ఉన్న వాహనాలను ఎవరు చూడని సమయంలో హ్యాండిల్ విరగగొట్టి దొంగిలిస్తున్నట్లు అంగీకరించినట్లు తెలిపారు. ఈ తరహాలోనే షాద్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు ద్విచక్ర వాహనాలు దొంగిలించినట్లు పోలీసులకు తెలిపారు. గతంలో కూడా నిందితులపై ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులు నమోదై ఉన్నాయని కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 4, ఆర్ జి ఐ పోలీస్ స్టేషన్ పరిధిలో 1, కొత్తూరు పిఎస్ పరిధిలో 4, అఫ్జల్గంజ్ పిఎస్ పరిధిలో 2 ఇలా మొత్తం 11 కేసుల్లో దొంగతనం చేసి జైలుకు వెళ్లి వచ్చాడని తెలిపారు. నిందితుడి వద్ద నుండి నాలుగు వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకునీ అతన్ని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. శంషాబాద్ డిసిపి రాజేష్, అడిషనల్ డిసిపి పూర్ణచందర్, షాద్నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో పట్టణ సీఐ విజయ్ కుమార్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో డిటెక్టివ్ ఎస్ఐ శివారెడ్డి క్రైమ్ టీం రవీందర్ సంతోష్ కరుణాకర్ జాకీర్ రాజు లు కేసు చేదంలో చాకచక్యంగా వ్యవహారించినట్లు ఉన్నతాధికారుల ద్వారా వారికి తగిన రివార్డును అందించడం జరుగుతుందని తెలిపారు.

# జయపురం పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్‌ల పంపిణి




**తొలి అక్షరం/నర్సింహులపేట ఆగస్టు 5:** మండలం లోని జయపురం గ్రామ ప్రభుత్వ పాఠశాల లో సుమారు 80 మంది విద్యార్థులకు ఎనిమిది వెయ్యిల రూ: విలువ చేసే టై , బెల్ట్ లు మందుల చుక్కమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు మాజీ సర్పంచ్ మందుల యాకన్న పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు అందజేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓ వెంకటయ్య మాట్లాడుతూ పాటశాలకు ఎలాంటి అవసరం ఏర్పడిన గ్రామస్తులు సహాయం చేయడంలో ముందుంటారని, విద్యార్థులకు టైం, బెల్ట్ లు అందజేయడం చాలా సంతోషంగా ఉందని, ఉపాధ్యాయులతో కలిసి మందుల యాకన్నకు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ రాంమోహన్ రావు హాజరై మాట్లాడుతూ ప్రయివేటు పాఠశాలలకు దీటుగా, ప్రభుత్వ పాఠశాలల్లో తగిన అర్హతలు, మంచి అనుభవం ఉన్న ఉపాధ్యాయులచే విద్యా బోధన అందిస్తున్నమని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా రెండు జతల ఏకరూప దుస్తులు, పాట్య పుస్తకాలు, రాత పుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకంలో పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నానమని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకట్రాం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు మందుల ఉపేంద్ర, రిటైర్మెంట్ పీఈటీ నెలకుర్తి, వీరారెడ్డి, మాజి ఎస్ఎంఎస్ చైర్మన్ రావుల శ్రీనివాస్, చెన్నారెడ్డి, పీఆర్పీ లు వీరన్న,రవి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యం

● నెక్కొండలో మహా సంపర్క్ అభియాన్ (ఇంటింటికి బిజెపి - ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు)



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 5:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు నెక్కొండ మండల కేంద్రంలోని నెక్కొండ మండలు అధ్యక్షులు నాయిని అనూష -అశోక్ వారి ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ పథకాలను గడపగడపకు ప్రచారం చేస్తూ, నరేంద్ర మోడీ గారి పాలనలో సాధించిన విజయాలను కీర్తిస్తూ, త్వరలో జరగబోవు స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు దామచర్ల రామారావు,శ్రీరంగం సంపత్, ప్రధాన కార్యదర్శిలు రాంపల్లి రాజగోపాల్,గడ్డల సతీష్,కార్యదర్శులు సూత్రపు సీను ,అశోక్ సీనియర్ నాయకులు తాళ్లూరి లక్ష్మయ్య, మండల మాజీ అధ్యక్షులు సింగారపు సురేష్,పసుల అశోక్,ఉల్లెంగుల రాజు,మాచర్ల రాజేందర్,కాసాని వీరస్వామి, దేవేందర్, చిన్న కొర్పుల్ బిజెపి పార్టీ బూత్ సభ్యులు కొయ్యడ అనిల్ కుమార్, ఇండ్ల సతీష్, ఇండ్ల ఏకాంబరం తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని గడపగడపకు తిరిగి విజయవంతం చేయడం జరిగింది.

# మూసీ వాగులో చిక్కుకున్న పశువుల కాపరులు రక్షించిన పోలీసు రెవిన్యూ అధికారులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ ఆగష్టు : 05:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన పశువుల కాపరులు రోజు వారిగా పశువులను మెపుకరావడనికి మూసీ పరిసర ప్రాంతంకు వెళ్లారు. సోమవారం రోజు మధ్యాహ్నం సమయంలో హైదరాబాదులో కురిసిన భారీ వర్షానికి మూసీ వాగు నీటి ప్రవాహం ఉధృతం కావడంతో మూసీ వాగుని దాటడం కష్టతరం కావడంతో పొద్దుటూరు వాగులో చిక్కుకున్న పశువుల కాపరులు పెద్దబోయిన బుచ్చయ్య, గజ్జి శ్రీను, పల్సం తరుణ్, పల్సం ప్రశాంత్ లు వాగు నుండి బయలుదేరడానికి ప్రయత్నించగా వాగునీటి ప్రవాహం ఉధృతం కావడంతో వాగును దాటడం కష్టతరంగా మారినది. మూసీ వాగు నీరు అంతకాంతకు పెరగడంతో తమ వద్ద ఉన్న సెల్ ఫోన్ సహాయంతో తమ వారికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు మూసి వాగు వద్దకు చేరుకుని పరిస్థితిని గమనించి స్థానిక పోలీసులకు రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న అధికారులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని వాగులో చిక్కుకున్న పశువుల కాపరులను కాపాడుటకు దాదాపు మూడు నాలుగు గంటలు పాటు శ్రమించి పశువుల కాపరులను కాపాడారు. ఈ రిస్క్యూ ఆపరేషన్ లో డిసిపి అకాంక్ష్ యాదవ్, ఏసిపి మధుసూధన్ రెడ్డి, సిఐ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ దశరథ, ఎస్సై యుగేందర్, ఫైర్ సిబ్బంది యాదగిరిగుట్ట, ఆర్ఐ కరుణాకర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, పోలీసు అధికారులు గ్రామ ప్రజలు అది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పనితీరును ప్రజాక్షేత్రంలోనే ఎండగడుగుతాం

● బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్



**తొలి అక్షరం/హన్మకొండ జిల్లా ఆగస్టు 5:** బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా బాలసముద్రంలో పార్టీ కార్యాలయంలో మంగళవారం కాలేశ్వరం కమిషన్ రిపోర్ట్ పై ముఖ్యమంత్రి, మంత్రుల అసత్య ప్రకటనపై మాజీ మంత్రి హరీష్ రావు హైదరాబాద్ తెలంగాణ భవన్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేయగా బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో లైవ్ టెలికాస్ట్ చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ బిఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ తో పాటు స్థానిక బిఆర్ఎస్ నేతలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ని చూశారు. అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నీళ్లు నిధులు నియామకాలు ఎజెండా గా సాగిందని 60 ఏళ్ల రాష్ట్ర కలను 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని సాధించిన తెలంగాణను కోటి ఎకరాల మాగానిగా మలిచేందుకు కాళేశ్వరం సహా అనేక సాగునీటి భారీ ప్రాజెక్టులను తెలంగాణ ప్రభుత్వం హయాంలోనే నిర్మించడం జరిగిందని అన్నారు.దేశంలోని అత్యంత వేగంగా కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిందని తెలంగాణ సాగు,తాగునీరు అవసరాలు తీర్చిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని కాంగ్రెస్ ప్రచారం ముమ్మాటికి అబద్ధపు అసత్యపు ప్రచారమేనని కేవలం మూడు పిల్లర్లు మాత్రమే కుంగాయని ప్రాజెక్టు మొత్తాన్ని కాంగ్రెస్ అపఖ్యాతి చేస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కేసీఆర్ పై బురద చల్లే ప్రయత్నం, కక్షపూరిత రాజకీయాలు చేస్తుందని కాంగ్రెస్ తీరును ప్రజాక్షేత్రంలోనినే ఎండగడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు,సుధీర్ కుమార్, మర్రి యాదవ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్, గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, గుడిపూడి నవీన్ రావ్



**తొలి అక్షరం/మరిపెడ ఆగస్టు 5:** మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని మా కుల తండా కు చెందిన ఇస్లావత్ సురేష్ కొన్ని రోజుల క్రితం అనారోగ్య సమస్యతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మహబూబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు మృతుడి నివాసానికి చేరుకొని చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి అండగా ఉంటాం అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గడ్డం వెంకన్న మాజీ జెడ్పిటిసి శారద రవీందర్ షేక్ లతీఫ్ బాలాజీ పానుగోత్ వెంకన్న లూనావత్ వెంకన్న బానోతు శ్రీను బోడ రెడ్డి పేపర్ శ్రీను జాటో గణేష్ తదితరులు పాల్గొన్నారు

# దొడ్డ శ్రీహరి వారి వర్ధంతికి హాజరైన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 5:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొడ్డ విజయ్ వారి తండ్రి దొడ్డ శ్రీహరి వర్ధంతికి హాజరైన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్,రామాలయ కమిటీ డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు,నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సూరపాపాయ్య బోనాలు







**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 5:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్నకోర్పోల్ గ్రామంలో ఘనంగా సూరపాపయ్య బోనాల పండుగను నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా తెలంగాణ శ్రావణ మాస బోనాల పండుగలను గ్రామ గ్రామాలలో ఘనంగా నిర్వహించుకోవడం అలవాయితీ. చుట్టుపక్కల గ్రామాలలో ఏ గ్రామంలో లేనటువంటి సూర పాపయ్య బోనాల పండుగను చిన్న కొర్పూల్ గ్రామస్తులు నిర్వహించడం జరిగింది . తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయానికి అద్దం పట్టే విధంగా గ్రామ గ్రామాలలో బోనాల పండుగ జరుపుకోవడం, తెలంగాణ సాంప్రదాయ సంస్కృతి కి అద్దం పడుతుంది. శివ సలతోత్తుల, పోతురాజుల తో,డప్పు సప్పులతో బోనాల పండుగ కొనసాగింది.

## భూభారతి సమస్యల పరిష్కారం వేగవంతం చేయండి: ఆర్డీఓ రమాదేవి



**తొలి అక్షరం/పాపన్నపేట ఆగస్టు 05:** భూభారతిలో రైతుల నుండి వచ్చిన సమస్యలను వేగవంతంగా పరిష్కారం చేయాలని మెదక్ ఆర్డీఓ రమాదేవి సూచించారు. మంగళవారం ఆమె పాపన్నపేట మండల తహశీల్దార్ కార్యాలయం సందర్శించారు. భూభారతిలో వచ్చిన సమస్యలు వాటి,పరిష్కారం కోసం తీసు కుంటున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. సమస్యల పూర్వాపరాలు తెలుసుకొని,ఆధారాలు పరిశీలించి పరిష్కరి ంచాలని ఆదేశించారు. తహశీల్దార్ సతీష్,సిబ్బంది ఉన్నారు.

## షాద్ నగర్ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్




**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 05:** షాద్ నగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2025 -26 విద్యా సంవత్సరానికి సంబంధించిన డిప్లమా ఇంజనీరింగ్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్ కోసం దరఖాస్తులుఆహ్వానించబడుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ ఎం. పరమేశ్వర్ తెలిపారు. కళాశాలలో ఉన్న కోర్సులు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ కోర్సులలో దరఖాస్తుల స్వీకరణ తేదీ 05 -08-2025 నుండి 07 -08- 2025 వరకు స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ కొరకు 8న పాలీసెట్ ఉత్తీర్ణులతో పాటు పాలిసెట్ 2025లో అర్హత సాధించని అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులు అన్నీ ఒరిజినల్ సర్టిఫికెట్లు వాటి జిరాక్స్ నిర్మిత ఫీజుతో తేదీ 08-08-2025 రోజున ఉదయం 9:30 నిమిషాలకు వ్యక్తిగతంగా హాజరుకావాలని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆసక్తి ఉన్న కోర్సుల్లో చేరాలని కోరారు మరిన్ని వివరాలకు కళాశాల యందు లేదా 8520009904 కు సంప్రదించాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## సీసీ రోడ్డుకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ 06 వవార్డు క్రాంతి నగర్ లో సిసి రోడ్డు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు మంగళవారం రోజు శంకుస్థాపన చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఏ ఎజాస్,ఆరో వార్డు కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కౌన్సిలర్ అంగిడి ఆంజనేయులు, ఆరో వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కుళ్ళ నర్సింలు, మల్లెల శ్రీకాంత్, వల్లపు ఉప్పలయ్య, వల్లపు కుమార్, ఆలేటి పాండు,వల్లపు శ్రీను, వల్లపు గణేష్,మరియు కాలనీవాసులు మార్ల సాయి, వెంకన్న, అశోక్, రాజు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు షూ, టై, బెల్టులను అందచేసిన నాయిని ధర్మపాల్ రెడ్డి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పల్లెర్ల గ్రామవాసి అయిన నాయిని ధర్మపాల్ రెడ్డి 30 వేల రూపాయల విలువ గల షూ,టై,బెల్టులను ఉచితముగా అందజేసినారు. ఈ వస్తువులను ఎంఈఓ చేతులమీదుగా విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి సోమయ్య,సహోపాధ్యాయులు మోహన్, వేణు,పాల్గొనడం జరిగింది.



## కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలనే ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ ధర్నా

**● పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 05:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్లపై ఢిల్లీలో కాంగ్రెస్ పోరుబాటకై చర్లపల్లి నుండి ఢిల్లీకి ప్రత్యేక రైల్లో బయలుదేరిన పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, వాకటి శ్రీహరి లకు భువనగిరి పట్టణంలో ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల తో కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు తీసుకురావడానికి ఢిల్లీ జంతర్మంతర్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ధర్నా చేస్తామని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ బీసీల రిజర్వేషన్ల పైన మొదటి నుంచి బాహాటంగానే వ్యతిరేకిస్తున్నారని బీసీల పట్ల బీజేపీ పార్టీకి ప్రేమ ఆదరణ లేదని విమర్శించారు. బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్రావు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మొదటి నుంచి వ్యతిరేకిస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల పట్ల కిషన్ రెడ్డికి ఎందుకు ఇంత వ్యత్యాసం అని సూటిగా ప్రశ్నిస్తున్న అని చెప్పారు. ముస్లింలు సాకుగా చూపించి బీసీ బిల్లును అడ్డుకోవాలని చూస్తున్నారని అన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు సాధనకై 1200 మందితో బీసీ నాయకులతో ప్రత్యేక ట్రైన్ ద్వారా చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి ఢిల్లీకి వెళ్తున్నామని అన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు యావత్ దేశానికి తెలంగాణ రోల్డ్ మోడల్గా మారిందన్నారు. బీసీ బిల్లు రాష్ట్ర గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, పిసిసి ప్రధాన కార్యదర్శి పోతున్న ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాం గిర్, కౌన్సిలర్ పడిగెల ప్రదీప్, పిట్టల బాలరాజ్, అతహార్, రాచమల్ల రమేష్, డాకూరి ప్రకాష్, సాల్వేర్ ఉపేందర్, ఈరకర్ శ్రీనివాస్, దాసరి మధు, రషీద్ హరిరాజు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై ఫవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ఇచ్చిన తన్నీరు హరీష్ రావు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 05:** యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్క్రీన్ లో కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఫవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ను వీక్షించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పైళ్ళ శేఖర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్, మాజీ డిసిసిబి చైర్మన్ టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ,మాజీ జెడ్పీ ఛైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ , రైతు బంధు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు కొలుపుల అమరేందర్ మరియు బిఆర్ఎస్ జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమం





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 05:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం దాతర్ పల్లి గ్రామ తండాలో బూత్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి అనే కార్యక్రమం రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మంగళవారం రోజు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యాదగిరిగుట్ట రూరల్ మండలం ఎలక్షన్ ఇంచార్జ్ పడమటి జగన్మోహన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గత 11 సంవత్సరాల నుంచి మోడీ ప్రభుత్వం చేసినటువంటి సంక్షేమ పథకాలను వివరిస్తూ 2,600 కోట్లతో బీబీనగర్ ఏమ్స్ నిర్మాణం, ప్రతి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద సిసి రోడ్లు, వీధిలైట్లు, స్మశాన వాటిక,పకృతి వనం, పచ్చదనం పరిశుభ్రత కింద ట్రాక్టర్, గ్రామ పంచాయతీల భవనాల నిర్మాణం, ప్రతి ఇంటికి ఉచిత బియ్యం కేంద్ర ప్రభుత్వమే మోడీ ప్రభుత్వం ఇస్తుందని ప్రతి ఇంటికి వివరించడం జరిగింది. ముఖ్యంగా యువత మహిళలు రైతులు ఎందుకంటే ఈ భారత దేశంలో వెన్నుముకగా పనిచేస్తున్న ఈ మూడు వర్గాలు బిజెపికి అండగా ఉండాలని కోరడం జరిగింది. రైతులకు యూరియా పైన 2340 రూ,, ల సబ్సిడీ, డీఏపీ పైన 2600 రూ,, ల సబ్సిడీ, ఇస్తున్న ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం, రైతులకు వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై ఇస్తున్నాం, డ్రిప్పు, ట్రాక్టర్లు, పనిముట్లు సబ్సిడీపై ఇస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం వాటిని మింగేస్తూ రైతులకు అన్యాయం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. ముఖ్యంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద గత పది సంవత్సరాల నుంచి 100 గజాల లోపల ఉన్నటువంటి పేద ప్రజలకు మూడు లక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మాట వాస్తవం కాదా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని అడగడం జరిగింది. రైతులకు అతివృష్టి అనావృష్టి వస్తే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించడం జరిగింది. కావున ప్రజలు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి ప్రత్యక్షంగా డైరెక్ట్ గా గ్రామ పంచాయతీలకు నిధులు వేస్తున్న ఏకైక ప్రభుత్వము నరేంద్ర మోడీ ప్రభుత్వం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అచ్చయ్య , కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు సత్యనారాయణ , మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ప్రసాద్, శ్రీకాంత్, నాని, జిల్లా మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## బీసీలకు న్యాయం జరగాలన్న లక్ష్యంతో పార్లమెంట్‌లో గలమెత్తెందుకు వాయిదా తీర్మానం

**● ఇచ్చిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 05:** లోక్‌సభలో మూడు రోజుల వాయిదా తీర్మానం ఇచ్చిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలన్న డిమాండ్‌తో ఈ అంశాన్ని అత్యవసరంగా చర్చకు తీసుకురావాలని పార్లమెంట్ సెక్రటరీని కోరారు. ఈ అంశం నేడు డైరీ నెంబర్ 182 కింద లిస్ట్ అయ్యింది. రాష్ట్రం మొత్తం నుండి బీసీ సంఘాలు, ప్రజాప్రతినిధులు ఎన్నో సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న ఈ అంశం ఇప్పుడు భారత రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నది. దీనిపై కేంద్రం తక్షణమే స్పష్టత ఇవ్వాలని ఎంపీ డిమాండ్ చేశారు. బీసీలకు తగిన ప్రతినిధిత్వం లభించేలా, వారి అభ్యున్నతికి తోడ్పడేలా 42% రిజర్వేషన్లు అనివార్యమవుతున్నాయి. ఇది కేవలం ఓ కులపు ఉద్యమం కాదు ఇది సమాజానికి సమానత్వం చేకూర్చే ప్రజాస్వామ్య పోరాటం. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఈ నేపథ్యంలో, పార్లమెంట్‌లో చర్చ జరిగేలా అన్ని ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని, బీసీల హక్కుల కోసం ప్రతి వేదికపై పోరాటం చేస్తామని ఎంపీ స్పష్టం చేశారు.

## ప్రజానాట్యమండలి జిల్లా జానపద-వీధి నాటకోత్సవాలను జయప్రదం చేయండి

**● మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు**





**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 5:** ఆగస్టు 20,21 రామన్నపేటలో జరిగే ప్రజానాట్యమండలి జిల్లా స్థాయి జానపద- వీధి నాటకోత్సవాలను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్సీ,జానపద-వీధి నాటకోత్సవాల ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షుడు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. స్థానిక కే.జే భవన్ లో ప్రజానాట్యమండలి కళాకారులతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించి, అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రజా కళలు పోరాట ఆయుధాలని అనేక ఉద్యమాలకు కళా కారులే ముందుండి నడిపించడం జరిగిందని అన్నారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో రామన్నపేటలో గ్రామీణ కళాకారులను జిల్లా వ్యాప్తంగా అనేక మందిని ఏకం చేసి జానపద జాతర నిర్వహించడం జరుగుతుందని. జానపద వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న గ్రామీణ కళాకారులకు కనీసం గుర్తింపు లేదని వారికి ప్రభుత్వం గుర్తింపు కార్డుల అందించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వస్తున్న పాశ్చాత్య విష సంస్కృతి మూలంగా గ్రామీణ కళలు పట్టుతప్పుతున్నాయని. విష సంస్కృతి నేటి యువత మెదళ్ళను కబలిస్తుందని వాపోయారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న జానపద వృత్తి కళాకారులు 20, 21 తేదీల్లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జానపద వీధి నాటకోత్సవాల ఆహ్వాన సంఘం అధ్యక్షులు కూరెళ్ళ నరసింహాచారి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటెపాక శివకుమార్,ఈర్లపల్లి ముత్యాలు, ప్రజానాట్యమండలి సీనియర్ నాయకుడు కందుల హనుమంతు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య, ప్రజాసంఘాల నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం, బల్గూరి అంజయ్య,వనం ఉపేందర్, బోయిని ఆనంద్,కల్లూరి నాగేష్, గౌరిగి సోములు, తొలుపునూరి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి మండల అధ్యక్ష,కార్యదర్శులు మేడి పృథ్వి, గంటపాక శ్రీకృష్ణ, నాగటి లక్ష్మణ్,మేడి ముకుంద, మునికుంట్ల లెనిన్, సాగర్ల శేఖర్, తుర్కపల్లి నరేష్, మజ్జుర్ సాయి, పుట్టల ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యం

**- శాలివాహన కుమ్మరి సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 05:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మంగళవారం రోజున మండల కేంద్రంలో కుమ్మరి సంఘం గుండాల మండల అడహాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మరి సంఘం కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కుమ్మరుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యం అవుతుందని, కుమ్మరులు రాజకీయాల్లోకి రావాలని, మన తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు ఒక్క ఎమ్మెల్యే గానీ , ఒక్క ఎంపీ గాని లేరని మన శాలివాహన కుమ్మర్లు ముందుకు రావాలని చట్టసభల్లో మన వాణి వినిపించాలని మన హక్కుల సాధనకు నిరంతరం కృషి చేయాలని అన్నారు. గుండాల మండల కేంద్రంలోని కాన్సెప్ట్ స్కూల్ నందు మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్, యాదాద్రి భువనగిరి జిల్లా సభ్యులు తాడూరి ఆంజనేయులు డీసీఎం, చిన్నగారి బలరాం, చిన్నగారి కృష్ణ, గుమ్మిడేల్లి భాస్కర్ సమక్షంలో కన్వీనర్ గా ఎలగందుల నవీన్ మరియు కో కన్వీనర్ గా ఎలగందుల మల్లయ్యతో పాటు సభ్యులుగా ఎలగందుల అశోక్ ఎలగందుల బాలయ్య ఎలగందుల వేణు ఇరగందుల స్వామి ఫోటోగ్రాఫర్, ఎలగందుల వీరస్వామిలను అన్ని గ్రామాల కుమ్మర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గుండాల అడహాక్ కమిటీ కన్వీనర్ ఎలగందుల నవీన్ కోకన్వీనర్ ఎలగందుల మల్లయ్య మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు సంఘాన్ని బలోపేతం చేస్తానికి నా వంతు కృషి తప్పకుండా చేస్తానని అన్నారు. ఈ కమిటీకి హాజరైన వారిలో ఆత్మకూరు(ఎం)మండల కన్వీనర్ కొత్తపల్లి గోవర్ధన్, మోత్కూరు మండల కన్వీనర్ మారుపాక బిక్షపతి, మరియు రామన్నపేట బొడ్డుపల్లి సైదులు, ఎలగందుల వెంకట్, నీర్లకంటి మస్తగిరి, వీరస్వామి ఈ సమావేశానికి గుండాల మండల పరిధిలోని గ్రామాల కుమ్మర్లు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

## తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్. షానూర్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,ఆగస్టు05:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద జర్నలిస్టులకు ఇండ్లు నిర్మించి ఇచ్చి వారిని ఆదుకోవాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ బాబా అన్నారు.మంగళవారం టిజేయు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ నిస్వార్ధంగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నారని, ఇప్పటివరకు జర్నలిస్టులకు సొంత ఇల్లు లేక అద్దె గృహాల్లో ఉంటూ జీవనం సాగిస్తున్నారని ఈ ప్రజా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయించి ఇల్లు కట్టించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్న బత్తిని మత్యాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి రెహమాన్, జిల్లా ప్రచార కార్యదర్శి బైరపాక సిరిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లింగ సమానత్వంపై సాధికారతపై మహిళలకు అవగాహన







**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సర్వేపల్లి గ్రామంలో కమ్యూనిటీ హాల్లో మూడు గ్రామాల పంచాయతీలు తిమ్మాపురం రాయపల్లి సర్వేపల్లి మహిళా నాయకురాలులకు ఒక్కరోజు శిక్షణ ఇవ్వడం జరిగింది. రిసోర్స్ పర్సన్గా పి సైదులు పాల్గొని మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి మహిళ నాయకత్వాన్నీ బలోపేతం చేయడానికి క్రిష్ చేయాలని విలేజ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్(ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు చెందిన)అంబేద్కర్ మాట్లాడుతూ బాస్కో సేవ కేంద్రం ఆధ్వర్యంలో లింగ సమానత్వం సాధికారతపై మహిళలకు శిక్షణ మహిళల ఉద్యోగం రాజకీయాలలో ముందుకు వెళ్లడం ప్రభుత్వం అందించే పథకాలకు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.మహిళలకు అవగాహన సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వ పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్లెస్స్ రెలినా, నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం,వాలంటీర్ కౌకుంట్ల మధుసుధన్ రెడ్డి, మహిళా లీడర్లు, తదితరులు పాల్గొన్నారు.


# వ్యాపారులకు జీఎస్టీ, ఐటీ రిటర్న్‌లపై అవగాహన సదస్సు




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు5:** తొర్రూర్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో స్థానిక వ్యాపారులకు జీఎస్టీ,ఐటీ రిటర్న్‌ల గురించి ఒక అవగాహన సదస్సు నిర్వహించారు.చాంబర్ అధ్యక్షుడు సురేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సీఏ వరుణ్ కుమార్ సమాధానాలిచ్చారు.వ్యాపార అభివృద్ధికి అవసరమైన సూచనలు, సలహాలు ఇస్తూనే, వ్యాపార రంగంలో పరిశ్రమలను స్థాపించడం ద్వారా తమ జన్మభూమి అభివృద్ధికి, పలువురికి ఉపాధి కల్పనకు కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ ప్రయత్నాలకు తన వంతు సహకారాన్ని అందిస్తానని వరుణ్ కుమార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ఉపాధ్యక్షులు చక్రపాణి, సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి హీరాధర్, కోశాధికారి శ్రీనివాస్, పత్రికా విలేకరులు సదాశివరావు, రాంబాబు, శ్రీనివాస్, చాంబర్ కార్యవర్గ సభ్యులు, ఇతర సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు చాంబర్ తరపున అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే, వరుణ్ కుమార్‌ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.




# తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ వారిని కలిసిన గట్టురాజు పెద్దమందడి మండల్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్



**తొలి అక్షరం/వనపర్తి :** ఢిల్లీలో నిర్వహించనున్న బీసీ రిజర్వేషన్ ధర్నా కార్యక్రమానికి హాజరయ్యేందుకు రైలు మార్గం లో వెళ్తున్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ వారిని అదే బోగీలో ప్రయాణిస్తున్న పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు మర్యాదపూర్వకంగా కలిసి వారితో ప్రస్తుత రాజకీయ అంశాల గురించి మాట్లాడడం జరిగింది .స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీకి మొదటి నుంచి కష్టపడుతున్న కార్యకర్తలకు ప్రథమ స్థానం కల్పించాలని వారికి విన్నవించుకోవడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించారు. మీనాక్షి నటరాజన్ వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేసి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.గట్టు రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం దేశంలోనే మొట్టమొదట కులగణన చేసి అట్టి బిల్లును రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం తెలుపగా కేంద్ర ప్రభుత్వాన్ని బీసీ బిల్లును ఆమోదించి షెడ్యూల్ 9 లో చేర్చి చట్టబద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరగా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ కాలం గడుపుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ అధినేత మల్లికార్జున్ ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ , రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , తెలంగాణ పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, కేంద్ర ప్రభుత్వాన్ని కి కనువిప్పు కలిగించి బీసీల చిరకాల ఆకాంక్ష నెరవేర్చాలని చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. చలో ఢిల్లీ కార్యక్రమానికి మద్దతుగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వారి ఆదేశానుసారం వనపర్తి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ఢిల్లీలో జరిగే మహాధర్నకు బయలుదేరడం జరిగింది అని తెలిపారు..

# నస్పూర్ సహారా ఆఫీస్ ముందు డిపాజిట్ దారుల నిరసన




**తొలి అక్షరం/నస్పూర్:** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని నస్పూర్ సహారా ఇండియా కార్యాలయం ముందు కాల పరిమితి దాటిన సహారా డిపాజిట్ లను వెంటనే చెల్లించాలని ప్లే కార్డ్స్ పట్టుకొని సహారా డిపాజిట్ దారులు నిరసన కార్యక్రమం చేపట్టారు.. ఈ సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడుతూ సింగరేణి విశ్రాంత కార్మికులు , వృద్ధులు , వితంతువులు, వికలాంగులు , సీనియర్ సిటిజన్స్ , మరియు అసంఘటిత రంగంలో పనిచేసే కూలీలు తమ రక్తాన్ని చెమటగా మార్చి పైసా పైసా కూడబెట్టిన లక్షలాది రూపాయల డబ్బులను భవిషత్తులో తమ కూతుర్ల పెళ్లిలకు , కొడుకుల చదువులకు , చిన్న ఇల్లు కట్టుకోవడానికి ఆసరా గా ఉంటాయనే ఉద్దేశం తో సహారా ఇండియా లో డిపాజిట్ చేసినామని , డిపాజిట్ చేసిన పాలిసీలు మెచ్యూరిటీ పూర్తి అయ్యి ఏండ్ల కేండ్లు గడుస్తున్న మా చెప్పులు అరిగేలా సహారా ఆఫీస్ ల పొంట తిరుగుతున్న మా యొక్క డిపాజిట్ డబ్బులను చెల్లించక పోవడం పట్ల తీవ్ర ఆవేదన తో ఈరోజు కార్యాలయం ముందు నిరసనకు దిగడం జరిగినదని మా యొక్క డిపాజిట్ లను వెంటనే చెల్లించని యెడల మా యొక్క కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మ హత్యలు చేసుకునుడే శరణ్యం అని బాధితులు ఆందోళన వ్యక్తం చేసినారు . కావున సహారా బాధితులను సమస్యల పై స్థానిక ప్రజా ప్రతినిధులు అన్ని రాజకీయ పార్టీలు స్పందించి న్యాయం చేసే విధంగా కృషి చేయాలని కోరినారు . ఈ సందర్భంగా కల పరిమితి దాటిన మా డిపాజిట్ లను వెంటనే చెల్లించాలని , సహారా బాధితుల ఐక్యత వర్ధిలాలీ అని పెద్ద పెట్టున నినాదాలు చేసినారు.ఈ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మరియు సహారా బాధితుల సంఘం నాయకుడు గజెల్లి వెంకటయ్య, సహారా బాధితులు బొద్దున దుర్గయ్య , మాచెర్ల శ్రీనివాస్, మోతె కాంతయ్య , మిట్ట రమాదేవి , డి తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు

# కెజిబివి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ

**తొలి అక్షరం/మొగుళ్ళపల్లి, ఆగస్టు 05:** మంగళవారం మొగుళ్ళపల్లి మండలం కోర్కేశాలలోని కేజీవీపీ పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సోమవారం పురుగుపడిన అల్పాహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనపై కలెక్టర్ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆహార నాణ్యతలో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు వంటవాళ్లను సస్పెండ్ చేశారు. కొత్తగా నియమితులైన వంటవాళ్లతో ముఖాముఖి మాట్లాడి మంచిగా వంట చేయాలని, ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని నాణ్యతకు కట్టుబడాలని, పాడైన బియ్యం, సరుకులు వినియోగించొద్దని స్పష్టం చేశారు. జిల్లాలోని 62 సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు వారి సమస్యలను తెలియచేయడానికి వీలుగా ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఫిర్యాదుల బాక్స్ కు తాళం వేయాలని, విద్యార్థులు తమ సమస్యలను ఆ పెట్టెల్లో స్వేచ్ఛగా వ్రాసి వేయాలని, ప్రతి వారం వాటిని తెరచి సమస్యలు గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అలాగే విద్యా శాఖ కార్యాలయంలో 9949194492, 9000996933, 9441924901 కంట్రోల్ రూము నంబర్లు ఏర్పాటు చేయాలని ఈ నంబర్లకు నేరుగా కాల్ చేసి ఫిర్యాదులు చేయవచ్చని చెప్పారు. అందిన సమాచారం గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. కలెక్టర్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. అల్పాహారంలో పురుగుపడిన ఘటనపై ఎస్ ఓ కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని డీఈఓకు సూచించారు. 8, 9, 10వ తరగతులను పరిశీలించి విద్యార్థులతో ఆహార నాణ్యత అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, ఇంఛార్జి వైద్యాధికారి డా శ్రీదేవి, తహసీల్దార్ సునీతా, ఎంపిడిఓ సురేందర్ తదితరులు. పాల్గొన్నారు.



# నూతన బాధ్యతలు స్వీకరించిన సిఐని సన్మానించిన బిఆర్ఎస్వి నాయకులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)పోలీస్ స్టేష న్‌కి నూతనంగా ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు స్వీ కరిం చిన సిఐ ఎస్.లింగయ్యని ఆత్మ కూరు(ఎం) పట్టణ బిఆర్ఎస్వి అధ్యక్షులు గడ్డం సతీష్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి నాయకులు యాస మహేందర్ రెడ్డి,నాతి మల్లికార్జున్,కూరెళ్ళ వినయ్, మాద నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# ధన్యవాదాలు తెలిపిన బిజెపి మాజీ మండల అధ్యక్షుడు కళ్ళెం శ్రీనివాస్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 05:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మాజీ మండల అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ గౌడ్ పుట్టినరోజుకు వచ్చిన వారికి మరియు శు భాకాంక్షలు తెలియపరిచిన వారికి మిత్రులు శ్రేయోభిలాషులు పార్టీ నాయకులకు అన్నదమ్ములకు అక్కాచెల్లెళ్లకు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# జూడో జాయింట్ సెక్రెటరీగా మహమూద్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 05:** యాదాద్రి భువనగిరి జిల్లా జూడో అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీగా ఎండి మహమూద్ మరియు వైస్ ప్రెసిడెంట్ గుజ్జ బాల్ లింగంలని రాష్ట్ర జూడో అసోసియేషన్ అధ్యక్షులు బి కైలాష్ యాదవ్ మరియు రాష్ట్ర జూడో అసోసియేషన్ కార్యదర్శి ఎంఏ అజీజ్ ఫారూఖ్ వరంగల్లో జరిగిన సర్వసభ్య సమావేశంలో నియమించారు.అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ మాపై నమ్మకంతో జిల్లా జాయింట్ సెక్రెటరీగా జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించి నందుకు రాష్ట్ర అధ్యక్షులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు జూడోలో మంచి ప్రావీణ్యం కల్పించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో శిక్షణ విద్యార్థులను అందిస్తామని తెలిపారు. పలువురు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# రద్దీగా ఉండే దారిలో సంత నిర్వహించడం వలన ప్రమాదాలు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రం నుండి సిద్దిపేటకు వెళ్లే హైవేలోని దారిలోనే నిర్వహిస్తున్న సంత. నిత్యం వాహనాలు తిరిగే ఈ రహదారిలో సంత నిర్వహించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కావున మున్సిపల్ అధికారి స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్

**● రాజకీయాల్లో నాకంటే నువ్వు చాలా జూనియర్ వి రేవంత్ రెడ్డి ● చిత్తశుద్ధి ఉంటే డైరెక్టర్ పాలిటిక్స్ చేయి డైవర్షన్ పాలిటిక్స్ కాదు ● కాళేశ్వరం కమిషన్ కాంగ్రెస్ కమిషన్ లా పనిచేస్తుంది ● కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తుంది ● రాబోయే పంచాయితీ ఎన్నికల్లో అధికసీట్లు గెలిచి సత్తా చాటుతాం**



**తొలి అక్షరం/మరిపెడ ఆగస్టు 5:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రం లో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు గుప్పించారు ప్రజలకు ఇవ్వవలసిన హామీలు ఇవ్వకుండా కాలక్షేపం చేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ కి కాంగ్రెస్ ప్రభుత్వం తెర తీస్తుంది అన్నారు కాళేశ్వరం కమిషన్ కాంగ్రెస్ పార్టీ కమిషన్ గా పనిచేస్తుంది అంటూ ఎద్దేవా చేశారు రాజకీయాల్లో రేవంత్ రెడ్డి నాకంటే చాలా జూనియర్ నీకు చిత్తశుద్ధి ఉంటే ఇస్తానన్న హామీలు ముందు నెరవేర్చు అవి చేయకుండా బీసీల రిజర్వేషన్ ల పేరుతో ఢిల్లీలో డ్రామాలు ఆడుతున్నావు అన్నారు తినడానికి తిండి లేదు కానీ మీసాలకి సంపంగి నూనె అన్నట్టు దళిత బంధు పెంచి ఇస్తా అన్నావు గిరిజన బందు ఇస్తా అన్నావు దమ్ముంటే వాటిని ఏ ఒక్కరికి అయినా ఇచ్చావా ఒకవేళ ఇస్తే చూపించు అంటూ అని సవాల్ విసిరారు బీఆర్ఎస్ పార్టీని బధనాం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది. పీసీ ఘోష్ కాంగ్రెస్ కార్యకర్తలాగ పనిచేసి కాంగ్రెస్ లీడర్లు మాట్లాడిన విషయాలనే రిపోర్టులో పొందు పరిచాడు. కెసిఆర్ ఆధ్వర్యంలో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ను నీరు గార్చి లక్ష ఎకరాలను ఎండ బట్టే కుట్రకు తెర లేపారు. దీన్ని ప్రజలు గమనించాలి అన్నారు అదేవిధంగా తెలంగాణ రైతాంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు వర్షాలు లేక పంటలు ఒకపక్క ఎండిపోతుంటే కనీసం రైతులకు సాగు నీరు ఇవ్వాలన్న సోయి కూడా లేకుండా ప్రభుత్వం పనిచేస్తుంది తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 420 హామీల అమలు చేసేది ఎప్పుడూ ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. అన్నారు రైతులకు 100శాతం ఋణ మాఫీ చేస్తామని చెప్పి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాక ఏదో అరకోరా చేసి చేతులెత్తేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి అధికారంలో కి వచ్చి బీసీలను మభ్య పెట్టే విధంగా డిల్లీ లో ధర్నా లు అంటూ నాటకాలు చేస్తున్నారు. మహిళలకు 2500 ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇచ్చిన దిక్కులేదు గాని కోటి మందినీ కోటీశ్వరులను చేస్తాడట మళ్లీ ఈ మాటలు నమ్మి ప్రజలు ఎవరు మోసపోకండి అన్నారు గ్రామాల్లో కనీస సౌకర్యాలను కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించలేక పోతుంది. ఏ గ్రామానికి వెళ్లిన గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లేవారు లేరు డ్రైనేజీలో చెత్త తీసేవారు లేరు కనీసం గ్రామపంచాయతీ అట్టర్లో డీజిల్ పోయడానికి కూడా డబ్బులు లేని పరిస్థితి ఈ ప్రభుత్వంలో వచ్చింది అన్నారు స్థానిక సంస్థల ఎన్నిక లు నిర్వహించకుండా గ్రామాల అభివృద్ధి నీ కాంగ్రెస్ ప్రభుత్వం కుంటు పడేలా చేస్తుంది. గ్రామాల్లో వీధి లైట్లు పెట్టించలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉన్నది. గ్రామ పంచాయతీలకు గత ప్రభుత్వం ఇచ్చిన ట్రాక్టర్ లకు డీజిల్ లేక కలెక్టర్ లు స్వాధీన పరుచుకొని దుస్థితికి తీసుకొచ్చారు. జాబ్ క్యాలెండర్ పేరిట నిరుద్యోగులను మభ్య పెట్టి చేతులెత్తేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. బీ ఆర్ ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలిచి సత్తా చాటుతుంది అదే కాకుండా మళ్లీ వచ్చే 2028 ఎన్నికల్లో డోర్నకల్ లో గెలిచేది విఆర్ఎస్ పార్టీనే అంటూ కార్యకర్తలకు మన ధైర్యాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమంలో మహబూబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు మాజీ ఎంపీపీ గడ్డం వెంకన్న మాజీ ఎంపీపీ అశోక్ రెడ్డి మాజీ జెడ్పిటిసి శారద రవీందర్ మండల సీనియర్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలి

**● సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా**






**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 05:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని తక్షణం అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్ చేశారు.మంగళవారం సిపిఎం భూదాన్ పోచంపల్లి మండల, పట్టణ విస్తృత స్థాయి సమావేశం స్థానిక సిపిఎం కార్యాలయంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు ప్రసాదం విష్ణు, పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కొండమడుగు నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక వాగ్దానాలను ప్రజలకు ఇచ్చి కేవలం ఉచిత బస్సు పథకం తప్ప ఏ ఒక్కటి సంపూర్ణంగా అమలు చేయలేదని అన్నారు. బస్సు పథకం కూడా పట్టణాలకు తప్ప గ్రామీణ ప్రాంతాలకు బస్సులు పోయేది లేదని ఆ పథకము గ్రామీణ ప్రజలకు ఉపయోగపడే పరిస్థితి లేదని తెలిపారు. అధికారం చేపట్టిన వెంటనే భూమి లేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయలు ఇస్తానని చెప్పి నేటికీ అమలు చేయలేదని అన్నారు. మరోపక్క వికలాంగులకు ఆరువేలు, వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలకు నాలుగు వేల రూపాయల చొప్పున పెన్షన్ పెంచి ఇస్తానని చెప్పి 20 నెలలు గడుస్తున్నా ఇవ్వడానికి ఏమీ ఇబ్బంది ఉన్నదని ప్రశ్నించారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం దళిత బంధు పేరుతో పది లక్షల రూపాయలు ఇస్తే నేను అధికారంలోకి వస్తే చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం అంబేద్కర్ అభయాస్తం కింద 12 లక్షల రూపాయలు ప్రతి దళిత కుటుంబానికి ఇస్తానన్న వాగ్దానము వాగ్దానంగానే మిగిలిందని నర్సింహ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పథకాలు కాయితాల మీద బాగున్నాయని అమలులో మాత్రం అందరికీ అందడం లేదని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ, అందరికీ ఇందిరమ్మ ఇల్లు అందడం లేదని కొందరికి ఇస్తే మరి మిగతా వారి పరిస్థితి ఎట్లా అని ప్రశ్నించారు. మహిళలకు నెలకు 2500 రూపాయలు, నిరుద్యోగ భృతి కూడా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలలో రోడ్లు, మురికి కాలువలు, వీధిలైట్లు, మంచినీళ్లు లాంటి సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని స్థానిక సంస్థలు ఎన్నికలు పెట్టక సర్పంచులు లేక గ్రామాల అభివృద్ధి మొత్తం కుంటు పడ్డదని ఆవేదన వెలిబుచ్చారు. ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజా సమస్యలు తెలుసుకోవడం తప్ప అమలు చేసే పరిస్థితి లేదని విమర్శించారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల మొత్తం గ్రామాలలో, పట్టణాలలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం పోరుబాట పేరుతో నిర్వహిస్తున్న ఆందోళన, పోరాట కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, అందెల జ్యోతి, మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి, పత్తి బిక్షపతి, నెలికంటి జంగయ్య, సామ జంగారెడ్డి, బోయపల్లి పుష్పలత, పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ నాయకులు కోట రమేష్, వాకిటి పద్మారెడ్డి, వారాల వీరారెడ్డి, కంజర్ల అశోక్ , బాత్క బిక్షపతి, పగిళ్ల గంగారెడ్డి, పగిళ్ల మల్లారెడ్డి, కోట భూపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కుండ - బోనం పండుగ

## తెలంగాణలో భక్తి, ఐక్యతలకు ప్రతీక



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 05:** తెలంగాణ కుండ – బోనం పండుగ, భక్తి, ఐక్యతకు ప్రతీక. **పరిచయం:** తెలంగాణ భూమి సంస్కృతి, సంప్రదాయాలకు నిలయంగా నిలిచింది. ఆ సంప్రదాయాల్లో అత్యంత ప్రాముఖ్యత కలిగినది బోనాల పండుగ. ఈ పండుగలో ఉపయోగించే తెలంగాణ కుండ సాధారణ పాత్ర కాదు – అది తల్లికి చేసే భక్తి సమర్పణకు ప్రతీక.ఈ పండుగలో ప్రతి ఒక్కరూ తమ గ్రామ దేవతకు కృతజ్ఞతలు తెలియజేసి, ఆశీర్వాదాలు కోరుకుంటారు.బోనం **పండుగ ప్రత్యేకత :** బోనం అనే పదం భోజనం నుంచి వచ్చింది. భక్తులు అమ్మవారికి అన్నం, పెరుగు లేదా బెల్లం కలిపిన అన్నంతో బోనం సిద్ధం చేసి,కుండలో పెట్టి తలపై పెట్టుకుని మోసుకుని గ్రామ దేవాలయానికి తీసుకెళ్తారు. ఇది అమ్మవారికి కృతజ్ఞతలు తెలిపే పూజ. ప్రత్యేకంగా ఆషాఢ మాసంలో బోనాలు జరుపుకుంటారు. ఈ సమయానికే పల్లెలో, పట్టణాల్లో అమ్మవారి ఆలయాలు అలంకరించబడతాయి. గ్రామాలు ఒక్కటిగా మారి సంబరాలు జరుపుకుంటాయి. భక్తులలో నమ్మకం కలిగినది ఏమిటంటే బోనం సమర్పణ వల్ల గ్రామానికి శాంతి, సుభిక్షం కలుగుతుందని. **తెలంగాణ కుండ ప్రాధాన్యత:** బోనాల్లో ఉపయోగించే కుండ చాలా పవిత్రమైనది. **దీన్ని ఇలా అలంకరిస్తారు:** కుండ చుట్టూ పసుపు, కుంకుమతో అలంకారం, కుండ నోరుకు వేప ఆకులు, గాజులు కట్టడం, పైభాగంలో నూనె దీపం వెలిగించడం. ఇది శక్తి, దైవత్వానికి సూచకం. మామిడి ఆకులు, రంగురంగుల వస్త్రాలు కప్పి అందంగా తీర్చిదిద్దడం. కుండను తలపై మోసుకుని మహిళలు పాదరక్షలు లేకుండా నడుస్తూ, అమ్మవారి పాటలు పాడుతూ, పల్లె పల్లెలో ఊరేగింపులు చేస్తారు. ఇది భక్తి, ఆనందానికి చిహ్నం.సాంప్రదాయ, ఆధ్యాత్మిక సందేశం. బోనాల పండుగ కేవలం పూజాకార్యం కాదు. ఇది ప్రకృతి, భక్తి, సమాజం కలిసిన వేడుక. **భూమికి గౌరవం** కుండ మట్టితో తయారు చేయడం మన భూమితో అనుబంధం గుర్తు చేస్తుంది. **మహిళల శక్తి:** పండుగలో మహిళలే ప్రధాన పాత్రధారులు అమ్మవారి శక్తి **ప్రతిబింబం. ఐక్యత:** గ్రామమంతా కలసి పండుగ జరుపుకోవడం బంధాలు మరింత బలపడటం.**సంస్కృతి పరిరక్షణ:** పోతురాజు నృత్యం, డప్పు వాయిద్యాలు, బోనం పాటలు ఇవి తరతరాలకు చేరే సంపద. యువతకు స్ఫూర్తి.నేటి వేగవంతమైన కాలంలో చాలా సంప్రదాయాలు మరచిపోతున్న తరుణంలో, బోనాలు మనకు మన మూలాలను గుర్తు చేస్తాయి. ఈ పండుగ చెబుతున్నది ఐక్యతే శక్తి సంస్కృతి గర్వకారణం. అమ్మవారి ఆశీర్వాదం నిజమైన సుభిక్షం. ముగింపు: తెలంగాణ కుండ, బోనాల పండుగ మన సంస్కృతికి జీవం పోసే ఉత్సవం. అమ్మవారికి కుండ సమర్పించడం కేవలం పూజ కాదుబీ అది మన తల్లిదండ్రులు, పూర్వీకులు ఇచ్చిన విలువలను కాపాడే వాగ్దానం.ఈ బోనాలు జరుపుకోవడం ద్వారా మన గ్రామం, మన సంఘం మరింత ఏకతాటిపైకి వస్తాయి. మన సంస్కృతిని గర్వంగా నిలబెట్టుకుందాం. అమ్మవారి ఆశీర్వాదంతో భవిష్యత్తు తరాలకు అందిద్దాం.తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఆలేర్ మండల కన్వీనర్ గంగదారి సుధీర్ కుమార్.

## డాక్టర్ ఎన్ అశోకుని పరామర్శించిన ప్రొఫెసర్ ముత్తయ్య



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 5:** రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన డాక్టర్ ఎన్ అశోక్ తండ్రి మరణించిన విషయం తెలుసుకొని తన గురువు ఉస్మానియా విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగం మాజీ అధ్యక్షులు. ప్రొఫెసర్ ముత్తయ్య వెల్లంకి గ్రామానికి వచ్చి అశోక్ కుటుంబ సభ్యులను పలకరించి తన తండ్రి అయిన ఎర్రోళ్ల మల్లయ్య చిత్రపటానికి పూలమాలవేసి సంతాపం తెలిపారు ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ జెడ్పిటిసి సందెల సుధాకర్. బిజెపి రాష్ట్ర నాయకులు కాసర్ల లింగం. ఎర్రోళ్ల యాదయ్య. ఎర్రోళ్ల నరసింహ. పోలేపాక కృష్ణ. ఐతపకా సత్తయ్య. వర్కలా రాము తదితరులు పాల్గొన్నారు

## కొమ్మాయిగూడెం గ్రామంలో సంపర్క్ అభియాన్ కార్యక్రమం



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 5:** కొమ్మయగూడెం గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో 40 41వ బూతులలో సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపగడపకు వెళ్లి బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాల గురించి వారికి వివరించడం జరిగింది పథకాలు అందుతున్నయా లేదా తెలుసుకొని నరేంద్ర మోడీ కి మద్దతుగా మిస్డ్ కాల్ ఇప్పివ్వడం జరిగిందినకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య మండల ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల ఇన్చార్జ్ తాటిపాముల శివకృష్ణ స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య బిజెపి సీనియర్ నాయకులు బెల్లి లింగస్వామి గోపగోని అశోక్ రేపాక లింగస్వామి మచ్చ మహేష్ ఐలాపురం అశోక్ గురజాల నవీన్ రెడ్డి మోరే రాజయ్య వీరమల్ల వీరేష్ డాకోజి నాగరాజు కంచి రమేష్ తీర్వాల మల్లేష్ వీరమల్ల గణేష్ పాల్గొన్నారు

## ప్రోపెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించాలి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 05:** తెలంగాణ కోసం తపించిన తపస్వీ ప్రోపెసర్ కొత్తపల్లి జయశంకర్ !ఈయన తెలంగాణ లోని వరంగల్ జిల్లాలోని ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన కుటుంబంలో లక్ష్మీకాంతారావు మహలక్ష్మి దంపతులకు జన్మించారు.ఈయన తెలంగాణ రాష్ట్రమే ధ్యేయంగా పరితపించిన వ్యక్తి మన ప్రోపెసర్ జయశంకర్ ! సిద్దాంతకర్త!మరియు తెలంగాణ మలిదశ తోలిదశ ఉద్యమాలలో ప్రధముడు తెలంగాణ రాష్ట్రం కోసం బ్రహ్మచారునిగా మిగిలిపోయిన వ్యక్తి మన ఫ్రోపేసర్ జయశంకర్ ! ఆయన జయంతిని మనం అందరం ఘనంగా నిర్వహించాలని తెలంగాణ ఉద్యమకారులు, తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ సభ్యులు దామరోజు వీరాచారి తెలంగాణ రాష్ట్ర ప్రజలను కోరుతున్నారు.

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఆహ్వాన పత్రిక అందజేత

**- కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల రవి)**

**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 5:** సర్దార్ సర్వాయి పాపన్న 18వ జయంతి ఉత్సవాలకు హాజరుకావాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగినది వారు తప్పకుండా హాజరవుతానని హామీ ఇవ్వడం జరిగింది వారిని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్( పరిటాల రవి) జిల్లా ప్రధాన కార్యదర్శి పరకాల అంజయ్య గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల మల్లేష్ గౌడ్ భువనగిరి మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ మండల గౌరవ అధ్యక్షులు కట్టెకోల హనుమంత్ గౌడ్ ఆత్మకూర్ మండల ప్రధాన కార్యదర్శి రాగటి యాదగిరి గౌడ్ రామన్నపేట మండల కార్యదర్శి కోనూరు సుధాకర్ గౌడ్ పాల్గొనడం జరిగింది



# కన్నడనాట అత్యాచార కాండ !

ధర్మస్థలి....ప్రజ్వల్ రేవణ్ణ ఈ రెండు పేర్లు దేశానికి ఇప్పుడు బాగా తెలిసి పోయాయి. ముఖ్యంగా కర్నాటక ప్రజల నోళ్లల్లో నిత్యం నానుతున్న పేర్లుగా చెప్పుకోవాలి. రెండూ ఒకే తరహా కేసులుగా చూడొచ్చు. ధ్మస్థలిలో అమ్మాయిలపై అత్యాచారం చేసి చంపేస్తున్నారని, అదృశ్యం అయిన కేసుల్లో ఇప్పటికీ ఆచూకీ దక్కలేదని గుర్తించారు. అనేకమంది అమ్మాయిల మరణాలు ఇప్పటికీ మిస్టరీగానే ఉన్నాయి. ఒకరిద్దరు మాత్రమే ఫిర్యాదు చేశారు. వాటిపై చర్యలు తీసుకోలేదు. ఈ విషయంలో నాటి బిజెపి ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దగా సీరియస్‌గా లేవు. అందుకే ప్రజల్లో ఉన్న సీరియస్ నెస్ ఇక్కడ కానరావడం లేదు. అందుకే దర్యాప్తు నత్తనడకన సాగిస్తున్నారు. సిట్‌ను వేసినా పెద్దగా ఉపయోగం లేదన్న చర్చ కూడా మొదలయ్యింది. ధర్మస్థలి వ్యవహారంలో పెద్ద తలకాయలు ఉన్నాయని, మాఫియా ఉందని అంటున్నారు. బాగా పలుకుబడి ఉన్న వ్యక్తుల ప్రమేయం ఉండడంతోనే అసలు నిజాలు బయటకు రావడం లేదని తెలుస్తోంది. అయితే ఈ కుంభస్థలం ఎప్పుడో బద్దలు కాక తప్పదు. మాజీ సానిటేషన్ ఉద్యోగి ఇచ్చిన ఫిర్యాదుతో కొంత కదలిక వచ్చినా, పాలకుల్లో ఏ మాత్రం చిత్తశుద్ధి లోపించినా దర్యాప్తు ముందుకు సాగదు. ఇకపోతే ప్రజ్వల్ రేవణ్ణ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఓ మాజీ ప్రధాని దేవగౌడ కుమారుడిగా, ఎంపిగా సాగించినా అత్యాచారకాండ అంతాఇంతా కాదు. దీనిపై చర్చించడం కూడా అవసరం. ఇలాంటి దగుల్బాజీల పాపం పండి జైలు శిక్ష పడింది. లేకపోతే మరింతగా విర్రవీగేవారు. ఎన్‌డిఎ కూటమి పార్టీ జెడిఎస్ మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణపై లైంగిక దాడి కేసులు నమోదైనప్పుడు కనీసమాత్రంగా కూడా నేతలు స్పందించలేదు. ప్రజల్వల్ తీర్పును స్వాగతించలేదు. న్యాయస్థానం



శిక్ష విధించాక కూడా మోడీ నుంచి కాని, బిజెపి నుంచికాని ఎలాంటి స్పందన లేదంటే మహిళలపై నేరాలకు పాల్పడ్డ వారికి మద్దతిచ్చినట్లుగా భావించాలి. ప్రజ్వల్‌పై ఒక కేసులోనే శిక్ష పడింది. మరిన్ని కేసులు విచారణలో ఉన్నాయి. వాటిలోనూ బాధితులకు న్యాయం జరిగేలా, నిందితునికి శిక్ష పడేలా అన్ని వ్యవస్థలూ పని చేయాలి. రాజకీయ పలుకుబడి, డబ్బు ఉన్న ప్రజ్వల్ పైకోర్టులను ఆశ్రయించే అవకాశం లేకపోలేదు. తప్పించుకోకుండా పోలీసులు, బాధితులు అప్రమత్తంగా ఉండాలి. ఇకపోతే కేసు వివరాల్లోకి వెళితే..ప్రజ్వల్ రేవణ్ణ నిజంగానే ఓ దుర్మార్గుడు. ఎందరో మహిళల మానాలను దోచుకున్న దుండగుడు. అతనికి జీవితఖైదు విధించడం సరైనదే. దీనిపై దేశవ్యాప్తంగా చర్చ జరాలి. ఇకపోతే రేవణ్ణ కేసులు చూస్తే ఆశ్చర్యం కలగమానదు. ఇంట్లో పనిమనిషిపై పలుమార్లు అత్యాచారం జరిపిన కేసులో అభియోగాలు రుజువు కావడంతో మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణకు బెంగళూరు ప్రజాప్రతినిధుల న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. ప్రజ్వల్‌ను దోషిగా నిర్ధారించిన కోర్టు, యావజ్జీవంతోపాటు 11.35 లక్షల రూపాయలు జరిమానా విధించి, దానిలో 11 లక్షలు బాధితురాలికి చెల్లించాలని కోర్టు ఆదేశించింది. మహిళలను కట్టుబానిసలుగా, వారిని సెక్స్ వర్కర్లుగా చూస్తున్న ప్రస్తుత సమయంలో న్యాయస్థానం వెలువరించిన ఈ తీర్పు మహిళలకు ఆశాకిరణం. రోజురోజుకు స్త్రీలపై అఘాయిత్యాల పరంపర కొనసాగుతున్న వేళ మహిళల్లో ఆత్మవిశ్వాసం నింపిందనే చెప్పాలి. ప్రజ్వల్‌పై మూడు లైంగిక దాడి కేసులు, ఒక లైంగిక వేధింపుల కేసు నమోదుకాగా మొదటి కేసులోనే శిక్ష పడింది. మిగతా కేసులు విచారణలో ఉన్నాయి. మైసూర్ ఆర్‌కె నగర్‌కు చెందిన ఒక మహిళ తనపై ఫాంహౌస్‌లో ప్రజ్వల్ పలుమార్లు అత్యాచారం చేశాడని ఫిర్యాదు చేయడంతో తొలికేసు నమోదైంది. గత సార్వత్రిక ఎన్నికల్లో రెండవ తడవ హసన్ నియోజకవర్గం నుంచి ప్రజ్వల్ ఎంపి అభ్యర్థిగా పోటీ చేశారు. పోలింగ్ ముగిశాక కేసు నమోదు కావడంతో జర్మనీకి పారిపోయాడు. ప్రత్యేక దర్యాప్తు బృందం అతన్ని స్వదేశానికి రప్పించి గతేడాది మే 31న అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి రిమాండ్ ఖైదీగా ప్రజ్వల్ జైలు ఊచలు లెక్కిస్తున్నాడు. కేసు దర్యాప్తు సమయంలో సిట్ కనుగొన్న విషయాలు విస్తుగొల్పేలా ఉన్నాయి. ప్రజ్వల్ రేవణ్ణ ప్రజాప్రతినిధిగా సమస్యలపై తన దగ్గరకొచ్చే మహిళలపై లైంగికదాడికి ఒడిగట్టాడు. బెదిరించో బలవంతంగానో లోబరుచుకునో లైంగిక దాడులకు బరితెగించాడు. అత్యాచారం చేసిన ప్రతిసారీ తన ఐ-ఫోన్‌లో ఆ దృశ్యాలను తానే రికార్డు చేసుకున్నాడు. అటువంటి రెండు వేలకు పైచిలుకు వీడియోల ను దర్యాప్తు సందర్భంగా ప్రజ్వల్ ఫోన్‌లో కనుగొన్నారు. అవి మార్ఫింగ్ వీడియోలుగా, రాజకీయ కుట్రగా ప్రజ్వల్ బుకాయించి,తప్పించుకోచూశాడు. అయితే అధునాతన సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో వీడియోలను విదేశాలకు పంపి, ఫోరెన్సిక్ పరీక్షలు చేయించి నిజమైనవేనని నిర్ధారించారు. కేవలం 14 మాసాల్లోనే కేసు ఛేదించడం వెనుక దర్యాప్తు అధికారుల కృషి, కోర్టులో వాదనల సందర్భంగా ప్రాసిక్యూషన్ కనబరిచిన చాకచక్యం అభినందించాల్సిందే. ఇవన్నీ కలిసి ప్రజ్వల్‌ను బోనులో దోషిగా నిలబెట్టాయి. అన్నింటికీ మించినది న్యాయం కోసం, దోషికి శిక్ష పడాలని బాధితురాలు కనబర్చిన పట్టుదల మహిళాలోకానికి స్ఫూర్తినిస్తుంది. ప్రజ్వల్ రేవణ్ణ సాదాసీదా యువకుడు కాదు. కర్ణాటక రాజకీయాలను శాసిస్తున్న కుటుంబానికి చెందిన మాజీ ఎంపి. ఆయన తాత దేవెగౌడ మాజీ ప్రధాని, పినతండ్రి కుమార స్వామి కేంద్ర మంత్రి, తండ్రి మాజీ రాష్ట్ర మంత్రి, ప్రస్తుత ఎంఎల్‌ఎ హెచ్‌డి రేవణ్ణ, తల్లి భవానీ గతంలో కార్పొరేటర్, సోదరుడు సూరజ్ ఎంఎల్‌ఎ. ఇంతమంది రాజకీయ కుటుంబంలో ఉన్న ప్రజల్వల్ తనకు తిరుగులేదని భావించాడు. అత్యాచార బాధితురాలిని అపహరించిన ప్రజ్వల్ తల్లి భవానీపైనా కేసు , ప్రజ్వల్ తండ్రి హెచ్‌డి రేవణ్ణపై కూడా లైంగిక వేధింపుల ఆరోపణల కేసు నమోదయ్యాయంటే బాధితులను ప్రజ్వల్ కుటుంబం తమ రాజకీయ పలుకుబడితో ఏ స్థాయిలో భయభ్రాంతులకు గురి చేసిందో తెలుస్తుంది. అయితే పాపం పండింది. ప్రజ్వలు ఎంతగా మొత్తుకున్నా సాక్ష్యాలు బలంగా ఉన్నాయి. అత్యాచారాలు చేసి పైశాచికానందం పొంది, వాటిని సెల్ ఫోన్లలో వీడియోలు తీసి మురిసి పోయిన ప్రజ్వల్ లాంటి వారికి జీవిత ఖైదు సరిపోదు. అలాగే ధర్మస్థలిపైనా నిజాయితీగా విచారణ జరగాలి. అప్పుడే ప్రజల్లో భరోసా వస్తుంది. కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్దని చాటుకోవడానికి ఇదో మంచి అవకాశం. రాజ్యాంగం పుస్తకాన్నిపట్టుకు తిరుగుతున్న రాహుల్ ఈ విషయంలో తమ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ధర్మస్థలి విషయంలోనూ నిగ్గు తేలేలా చేస్తే మంచిది.

# ఢిల్లీలో టెస్లా రెండో అడుగు

### ముంబై తరవాత ప్రారంభానికి సిద్ధం
### 11న షోరూమ్ ప్రారంభానికి నిర్ణయం

న్యూఢిల్లీ,ఆగస్టు5: ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా అధికారికంగా భారత విపణిలోకి ఇప్పటికే అడుగుపెట్టింది. గత నెల 15న ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూంను ప్రారంభించింది. ఇప్పుడు రెండో షోరూం ప్రారంభించేందుకు టెస్లా సిద్ధమైంది. దేశ రాజధాని ఢిల్లీలో తన సెకెండ్ షోరూంను తెరవబోతోంది. ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో గల ఏరోసిటీలో టెస్లా సెకెండ్ షోరూంను ఆగస్టు 11న ఓపెన్ చేయనుంది.ఇందుకోసం వరల్డ్‌మార్క్ కాంప్లెక్స్‌లో 4,000 చదరపు అడుగుల స్థలాన్ని టెస్లా సంస్థ లీజుకు తీసుకున్నట్లు- తెలిసింది. పార్కింగ్ సౌకర్యాలుగల ఈ షోరూమ్ స్పేస్‌కుగాను నెలకు రూ.25 లక్షలు అద్దె చెల్లించేలా కంపెనీ ప్రమోటర్, బిలియనీర్ ఎలాన్ మస్క్ డీల్ కుదుర్చుకున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన 'వై' మోడల్ కార్లను భారత వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చింది . రియర్‌వీల్ డ్రైవ్, లాంగ్-రేంజ్ వేరియంట్ కార్లను అమ్మకానికి ఉంచింది. ఇక ధర విషయానికొస్తే రియర్-వీల్ డ్రైవ్ (ఆర్‌డబ్ల్యూడీ) వేరియంట్ ధర రూ.




59.89 లక్షలు, లాంగ్-రేంజ్ ఆర్‌డబ్ల్యూడీ వేరియంట్ ధరను రూ. 67.89 లక్షలుగా నిర్ణయించింది. వీటి 'ఆన్ రోడ్' ధరల్ని పరిశీలిస్తే ఆన్-రోడ్ ధర రూ. 61.07 లక్షలుకాగా, లాంగ్-రేంజ్ వెర్షన్ ఆన్-రోడ్ ధర రూ. 69.15 లక్షలుగా ఉంది. టెస్లా అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, ఇందులో 18 శాతం జీఎస్టీతో సహా రూ. 50,000 అడ్మినిస్ట్రేషన్, సర్వీస్ ఫీజు కూడా ఉంటుంది. ఈ వాహనాలు చైనాలోని టెస్లా షాంఘై గిగాఫ్యాక్టరీ నుంచి దిగుమతయ్యాయి. ఈ వై మోడల్ వేరియంట్ ధరలు అమెరికాలో 44,990 డాలర్లు (భారత కరెన్సీలో రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్ (రూ.31.57 లక్షలు), జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09 లక్షలు)గా ఉన్నాయి. వీటితో పోలిస్తే భారత్‌లోనే ఈ వై మోడల్ ధరలు అధికం కావడం గమనార్హం. దిగుమతి సుంకం, లాజిస్టిక్స్ ఖర్చులే ధర పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది. అయితే టెస్లాపై మోజుతో ఇండియాలో మార్కెట్ పెరుగుతందని భావిస్తున్నారు.

# అద్వానీ రికార్డు బ్రేక్

### • అత్యధిక కాలం హోంమంత్రిగా అమిత్ షా



**న్యూఢిల్లీ,ఆగస్టు5:** ప్రధానిగా నరేంద్ర మోదీ సరికొత్త రికార్డు సృష్టించినట్లుగానే హోంమంత్రి అమిత్ షా కూడా అత్యధిక కాలం హోంమంత్రిగా రికార్డు సృష్టించారు. ఎలాంటి విరామం లేకుండా దేశాన్ని అత్యధిక కాలం పరిపాలించిన ప్రధానిగా ఇందిరాగాంధీ పేరుతో ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. మోదీ తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం ఓ సరికొత్త రికార్డు నెలకొల్పారు. దేశ చరిత్రలో ఎవరూ అందుకోలేని అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. దేశ చరిత్రలో అత్యధిక కాలం కేంద్ర హోంశాఖమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా అమిత్ షా రికార్డు సృష్టించారు. ఇప్పటి వరకూ బీజేపీ అగ్ర నేత ఎల్‌కే అద్వానీ పేరుతో ఉన్న రికార్డును షా బద్దలు కొట్టారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక అమిత్‌షా 2019లో కేంద్ర హోంమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఐదు సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేశారు. ఆ తర్వాత జరిగిన 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చింది. దీంతో షా వరుసగా రెండోసారి కూడా హోంశాఖ బాధ్యతలనే స్వీకరించారు. దీంతో షా హోంశాఖ బాధ్యతలు స్వీకరించి నేటికి ఆరు సంవత్సరాల 64 రోజులు పూర్తైంది. దాదాపు 2,194 రోజులు అమిత్ షా హోం మంత్రిగా పనిచేశారు. ఫలితంగా బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వానీ రికార్డును షా బద్దలుకొట్టారు. 1998-1999, 1999-2004 వరకూ ఎల్‌కే అద్వానీకేంద్ర హోం మంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే. దాదాపు 2,193 రోజులు అద్వానీ ఈ పదవిలో కొనసాగారు. ఇప్పుడు ఆ రికార్డును అమిత్ షా అధిగమించారు. ఇక కేంద్ర హోం శాఖ బాధ్యతలు చేపట్టిన అమిత్ షా తన హయాంలో ఆర్టికల్ 370 రద్దు సహా అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా దేశంలో నక్సలిజంపై ఉక్కుపాదం మోపుతున్నారు. మొత్తంగా అమిత్ షా అత్యధిక కాలం హోంమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా రికార్డు నెలకొల్పాలరు.

# గువ్వలా ఎగిరిపోతున్న బాలరాజు

### కాంగ్రెస్ వైపు అడుగులు వేస్తున్నట్లు చర్చ

**మహబూబ్‌నగర్,ఆగస్టు5:** ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రాజీనామా చేయడం వెనక ఏమైై ఉంటుందా అని అంతా చర్చిస్తున్నారు. ఇప్పుడే బిఅర్‌ఎస్‌కు రాజీనామా చేయడంలో ఆంతర్యమేమిటో తెలియడం లేదు. అయితే ఆయన అధికార కాంగ్రెస్‌లోకి వెళతారన్న ప్రచారం కూడా ఉంది. ఇకపోతే బీఆర్‌ఎస్ పార్టీపై అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు షాకింగ్ కామెంట్స్ చేశారు. భవిష్యత్తులో బీజేపీతో బీఆర్‌ఎస్ పొత్తు ఉంటుందని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత చెప్పినట్లుగానే పరిణామాలు ఉంటున్నాయని అన్నారు. బీఆర్‌ఎస్‌లో పరిణామాలు చూస్తుంటే పొత్తు పెట్టు-కున్నా ఆశ్చర్యం లేదని ఆక్షేపించారు. బీఆర్‌ఎస్, బీజేపీ వ్యవహారంపై ఎమ్మెల్సీ కవిత లాంటి నేతలు కూడా చెప్పారని గుర్తుచేశారు. బీఆర్‌ఎస్‌లో తనకు భవిష్యత్తు లేదనే అసంతృప్తితోనే రాజీనామా చేశానని చెప్పుకొచ్చారు. మంగళవారం గువ్వల బాలరాజు మాట్లాడారు. ఈ సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్ నేతలు తనకు టచ్‌లోకి వచ్చిన మాట వాస్తవమని గువ్వల బాలరాజు స్పష్టం




చేశారు. అచ్చంపేట నియోజకవర్గం ప్రజల అభిప్రాయం మేరకు ఏ పార్టీలో చేరాలో నిర్ణయం తీసుకుంటా నని తెలిపారు. బీఎల్ సంతోష్‌ను తాను ఎప్పుడూ విమర్శించలేదని చెప్పుకొచ్చారు. అప్పట్లో బీఎల్ సంతోష్ ఎవరో కూడా తనకు తెలియదని గువ్వల బాలరాజు అన్నారు. కేసీఆర్ ఇచ్చిన టాస్క్‌ను మాత్రమే తాను పూర్తి చేశానని క్లారిటీ- ఇచ్చారు. బీఆర్‌ఎస్ నాయకత్వం.. ప్రజల్లో బలం లేని రెడీమేడ్ లీడర్స్‌ను నమ్ముకుంటుందని వ్యాఖ్యానించారు. జనరల్ నియోజకవర్గాల్లో దళితులకు సీట్లు ఇచ్చే దమ్ము బీఆర్‌ఎస్‌కు ఉందా అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఏడాదిన్నర కాలంగా బీఆర్‌ఎస్‌లో తనకు ప్రాధాన్యం తగ్గించారని గువ్వల బాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. గువ్వల బాలరాజు బీఆర్‌ఎస్ కార్యకర్తతో మాట్లాడినట్లుగా ఓ ఫోన్ కాల్ వైరల్ అవుతోంది. ఈ ఫోన్ కాల్‌లో ఏం మాట్లాడరంటే.. 'బీజేపీతో బీఆర్‌ఎస్ పొత్తు పెట్టుకుంటుందని లేదా విలీనం అవుతుందనే వార్తలు వస్తున్నాయి. అలాంటప్పుడు మన అభ్యర్థిత్వం ఎగిరిపోతుంది. గతంలో బీజేపీతో నేను పోరాటం చేశా. బీఆర్‌ఎస్ కంటే ముందే నా దారి నేను చూసుకుని.. బీజేపీలో కలవడం మంచిదని నిర్ణయం తీసుకున్నా. పార్టీలో నన్ను కాదని నాగర్ కర్నూల్ ఎంపీ టికెట్ ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ఇచ్చారు. ఆ విషయం ఎంతో బాధించిందని గువ్వల బాలరాజు మాట్లాడుతు న్నట్లుగా ప్రచారం జరుగుతోంది. దీనినిబట్టి ఆయన కాంగ్రెస్‌లో చేరడం ఖాయమని అంటున్నారు. ఇకపోతే జిల్లాకు చెందిన సిఎంగా రేవంత్ ఉండడంతో ఆయన అటువైపు మొగ్గు చూపుతున్నారని కూడా ప్రచారం. మొత్తంగా ఎటు వెళ్లినా ఇప్పటికిప్పుడు గువ్వలకు వచ్చే ఉపయోగం ఏమీ ఉండకపోవ్చు.

# చిన్నారులకూ స్మార్ట్ కాటు

స్మార్ట్‌ఫోన్లు రోజురోజుకూ కొత్తపుంతలు తొక్కే కొద్దీ వాటిని వాడే వారి సంఖ్య కూడా పెరుగుతోంది. ఒక్క 2025 సంవత్సరంలోనే ప్రపంచవ్యాప్తంగా దాదాపు 730 కోట్ల మంది స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు ఉన్నట్లు ఓ అంచనా. అందులో 69 కోట్ల మంది మన భారతదేశంలో ఉన్నారు. అంటే దేశ జనాభాలో దాదాపు సగం మంది స్మార్ట్‌ఫోన్లుఉపయోగిస్తున్నారన్న మాట. అయితే వీరిలో చెప్పుకోదగ్గ శాతం మంది టీనేజర్లు, చిన్నపిల్లలు ఉండడం గమనార్హం. రాంచీ ఎయిమ్స్ నిర్వహించిన తాజా సర్వే ప్రకారం అయిదేళ్లకన్నా తక్కువ వయసు ఉన్న పిల్లలు ఇప్పుడు సగటున ప్రతిరోజూ 2 గంటల పాటు మొబైల్ ఫోన్లలో మునిగి తేలుతున్నారు. ఇదే ఇప్పుడు అందరినీ ఆందోళనలో పడవేస్తోంది. చిన్నపిల్లలు రోజంతా నిత్యం మొబైల్ స్క్రీన్లు చూస్తూ గడిపేయడాన్ని అనుమతించడం వల్ల తీవ్ర దుష్పరిణామాలు ఎదురవుతాయని చిన్న పిల్లల వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.మానసిక ఆరోగ్యం దెబ్బతినడం, ఎదుగుదల సరిగా లేకపోవడం, అన్నిటికీ మించి మొబైల్ ఫోన్లకు బానిసలుగా మారడం వంటి దుష్పరిణామాలు ఎదురవుతాయని వారు హెచ్చరిస్తున్నారు. 21వ శతాబ్దంలో స్మార్ట్‌ఫోన్లు చిన్నపిల్లల జీవితాల్లో తప్పనిసరి భాగమయ్యాయని కొంతమంది వాదించవచ్చు. తల్లిదండ్రులు బిజీ లైఫ్‌ల కారణంగా చిన్నపిల్లలు తమను చికాకు పెట్టకుండా ఉండేందుకు వారికి స్మార్ట్‌ఫోన్లు ఇచ్చి ఒక విధంగా వారిని వాటికి అడిక్ట్ అయేలా చేస్తున్నారని చెప్పవచ్చు. వాస్తవానికి కరోనా మహమ్మారి సైతం చిన్నపిల్లలు స్మార్ట్‌ఫోన్లలో మునిగి తేలేలా చేసిందని చెప్పవచ్చు. అప్పట్లో స్కూళ్లు మూతపడ్డం, ఆన్‌లైన్ తరగతులు జరుగుతూ ఉండడంతో పిల్లలకు స్మార్ట్‌ఫోన్లు తప్పనిసరిగా మారాయి. అయితే అప్పుడు మొదలైన ఈ అలవాటు ఇప్పుడు వారిపట్ల శాపంగా మారుతోంది.కరోనా ముప్పు తొలగిపోయినప్పటికీ అప్పుడు మొదలైన స్మార్ట్‌ఫోన్ వాడకం అనే జబ్బు ఇప్పుడు కూడా మరింత ప్రమాదకరంగా మారింది.ఓ విధంగా తల్లిదండ్రులు సైతం పిల్లలు తమ జోలికి రావడం లేదు కదా అని వారు ఫోన్లలో మునిగిపోతున్నా చూసీచూడనట్లు ఉండిపోతున్నారు. అయితే ఇప్పుడిప్పుడే దీనివల్ల ఎదురవుతున్న ముప్పును వారు గ్రహిస్తున్నారు.కానీ ఈ జాడ్యాన్ని ఎలా పోగొట్టాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. అయితే వాస్తవానికి పిల్లలు స్మార్ట్‌ఫోన్లు చూడకుండానే పెరగగలరని చిన్నపిల్లల వైద్యనిపుణులు అంటున్నారు. ఎందుకంటే ఈ స్మార్ట్‌ఫోన్లు రాకముందు వారు అలాగే పెరిగి పెద్దవాళ్లయ్యారు కదా అనేది వారి వాదన.

# విశ్వంభరలో ఆషిక పోస్టర్ విడుదల




మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న భారీ విజువల్ ఎక్స్‌పీరియెన్స్ మూవీ 'విశ్వంభర'. యంగ్ డైరెక్టర్ వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ఫాంటసీ డ్రామా, ఇప్పటివరకు వచ్చిన ప్రతి అప్డేట్‌తో భారీ హైప్ క్రియేట్ చేస్తోంది. ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తుండగా, యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇందులో భాగంగా తాజాగా ఈ మూవీ నుంచి స్పెషల్ ట్రీట్ వచ్చింది. ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా నటిస్తున్న ఆషిక రంగనాథ్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌కి వచ్చిన స్పందన చూస్తుంటే.. ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. పోస్టర్ అదిరిపోయింది, ఆషిక కళ్ళలో మ్యాజిక్ ఉంది, విశ్వంభరకు మరో హైలైట్ ఆమె అవుతుందని ఫిక్స్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఆమె అందాన్ని, క్యారెక్టర్ డెప్త్‌ను హైలైట్ చేస్తోంది. చిరు సరసన త్రిషతో పాటు–, సెకండ్ హీరోయిన్ ఈ కన్నడ బ్యూటీ ఆషిక రంగనాథ్ నటిస్తోంది. ఈ సినిమాను అత్యంత భారీ స్థాయిలో రూపొందిస్తున్న యూవీ క్రియేషన్స్, ప్రమోషనల్ స్ట్రాటజీలో కూడా కొత్తదనం చూపించబోతున్నారు. బర్త్ డే పోస్టర్‌తో మొదలైన ఈ ప్రమోషన్ రన్ ఇక నుంచి రెగ్యులర్‌గా సాగనుందని సమాచారం. భారీ సెట్‌లు, విజువల్ ఎఫెక్ట్స్, మైథలాజికల్ టచ్‌తో కూడిన ఈ సినిమాను వినాయక చవితి లేదా దసరా సీజన్లో విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. అంతే కాదు ఎం.ఎం.కీరవాణి అందిస్తున్న సంగీతం మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికే బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్, రీసెంట్ గా 'హరి హర వీరమల్లు' వంటి సినిమాల్లో తన వర్క్‌కి ఇంటర్నేషనల్ గుర్తింపు తెచ్చుకున్న కీరవాణి.. ఇప్పుడు 'విశ్వంభర'కి సంగీతం అందిస్తుండటంతో మ్యూజిక్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి.

# సినిమా ఫెయిల్యూర్‌కు రివ్యూలు కూడా ఓ కారణం

## హీరోయిన్ మృణాళ్ ఠాకూర్




ఏదైనా ఒక సినిమా వచ్చిందంటే చాలు.. యూట్యూబ్ రివ్యూల, ట్విట్టర్ కామెంట్స్, ఇన్‌స్టా రీల్స్‌తో మైండ్ బ్లాక్ అంటూ ఇష్టం వచ్చిన రివ్యూ ఇస్తున్నారు. అసలు సినిమా ఎలా ఉందో తెలిసేలోపే.. 'ఫ్లాప్', 'ఓవరాక్టింగ్', 'బోర్' అంటూ ట్యాగ్‌లతో దండం పెట్టి ప్రేక్షకుల అభిప్రాయాలను దారి తప్పిస్తున్నారు ఈ ట్రెండ్‌పై ఇప్పటికే పలువురు హీరోలు, నిర్మాతలు నిప్పులు చెరిగారు. తాజాగా బాలీవుడ్ బ్యూటీ– మృణాల్ ఠాకూర్ కూడా ఇదే విషయంపై స్పందించింది. ఇటీవల బాలీవుడ్ లో మృణాల్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' విడుదలైన మిశ్రమ స్పందన అందుకుంది. ఈ క్రమంలో మృణాల్ తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఫ్యాన్స్‌తో చిట్ చాట్ నిర్వహించారు. ఇందులో ఓ అభిమాని.. నేను నెగిటివ్ రివ్యూలు చూసి 'సన్ ఆఫ్ సర్దార్ 2' సినిమా చూడలేదు అంటూ కామెంట్ చేశాడు. దీనిపై ఆమె స్పందిస్తూ.. చాలా రివ్యూలు తప్పుదారి పట్టించేవిగా ఉంటున్నాయి. అందుకే రివ్యూలను నమ్మకుండా, మీరే సినిమా చూసి ఓ అభిప్రాయం ఏర్పరచుకోవాలి. ఒక్కోసారి సినిమా ఫెయిల్యూర్‌కి రివ్యూలే కారణం అవుతాయి అంటూ కుండ బద్దలు కొట్టేసింది. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రివ్యూలు చూసి ప్రేక్షకులు సినిమాకు వస్తే.. అసలు సినిమా ఆత్మను చూడకముందే దాన్ని ఖండించేసినట్లే అవుతుందని ఇండస్ట్రీలో చాలామంది నిపుణులు కూడా చెబుతున్నారు. అయిన కూడా వారి ఆగడాలు ఆగడం లేదు. ఇక ప్రజంట్ మృణాల్ వరుస చిత్రాలతో బిజీగా గడుపుతున్నారు.

# ఉస్తాద్‌లో పవన్ షెడ్యూల్ పూర్తి



దర్శకుడు హరీష్ శంకర్ వెల్లడి పవన్ కల్యాణ్ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా కోసం అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్నారు. తాజాగా వారికి దర్శకుడు గుడ్‌న్యూస్ చెప్పారు. ఈ సినిమాలో పవన్‌కు సంబంధించిన షెడ్యూల్ పూర్తయినట్లు– తెలుపుతూ ఓ ప్రత్యేక ఫొటో పంచుకున్నారు. ఇటీవలే 'హరిహర వీరమల్లు'తో పలకరించిన పవన్‌కల్యాణ్ అదే జోష్‌తో ఇప్పుడు 'ఉస్తాద్ భగత్‌సింగ్'ను పూర్తి చేశారు. ఆయన సపోర్ట్ వల్లే ఈ షెడ్యూల్ త్వరగా పూర్తయినట్లు– హరీశ్ తెలిపారు. ఈ సందర్భంగా పవన్‌పై ప్రశంసలు కురిపించారు. మాటిస్తే నిలబెట్టుకోవడం, మాట మీదే నిలబడడం.. మీరు పక్కనుంటే కరెంట్ పాకినట్లే అంటూ ఆయనతో దిగిన ఫొటోను పంచుకున్నారు. ఈ రోజును తన జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేనని దర్శకుడు తెలిపారు. పవన్ ఎనర్జీ సినిమాకు మరింత పవర్‌ను ఇచ్చిందన్నారు. సపోర్ట్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం హరీశ్ షేర్ చేసిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో పవన్ సింపుల్ లుక్‌లో కనిపించడంతో అభిమానులు షేర్ చేస్తున్నారు. 'గబ్బర్‌సింగ్' తర్వాత పవన్‌కల్యాణ్ – హరీశ్‌శంకర్) కాంబోలో రూపొందుతోన్న ఈ చిత్రంపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టు–కున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఆయన సరసన శ్రీలీల, రాశీ ఖన్నా నటిస్తున్నారు. దేవీశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం పవన్ 'ఓజీ'లో నటిస్తున్నారు. సుజీత్ దర్శకత్వంలో గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఇది రానుంది.

# భారత్-చైనా యుద్ధం ఆధారంగా 120 బహదూర్




బాలీవుడ్ నటుడు ఫర్హాన్ అక్తర్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం '120 బహదూర్' . 1962లో జరిగిన భారత్–చైనా యుద్ధం ఆధారంగా తెరకెక్కుతున్న ఈ మూవీని రజనీష్ దర్శకత్వం వహిస్తుండగా.. పరమ వీర చక్ర పురస్కార గ్రహీత మేజర్ సైతాన్ సింగ్ భాటి పాత్రలో ఫర్హాన్ అక్తర్ నటించబోతున్నాడు. రాశీఖన్నా కీలక పాత్రలో నటిస్తుంది. ఈ చిత్రం నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. భాగ్ మిల్కా భాగ్ తర్వాత ఫర్హాన్ అక్తర్ మరోసారి బయోపిక్ చేస్తుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.

-------------------------

# నిజాయతీ గల వ్యక్తిగా నన్ను గుర్తిస్తే చాలు

**: జూనియర్ ఎన్టీఆర్**



'ఆర్‌ఆర్‌ఆర్' సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో మార్కెట్ పెంచుకున్న జూనియర్ ఎన్టీఆర్... ఇప్పుడు 'వార్ 2'తో బాలీవుడ్ లోకి డైరెక్ట్ ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ఈ సినిమా ఈనెల 14న రిలీజ్ కాబోతోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తారక్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సినిమాలకు సంబంధించి... కుటుంబ వారసత్వం విషయంలో ఏం జరుగుతుందో తనకు తెలియదని, తాను ఎలాంటి ప్లాన్స్ వేసుకోలేదని చెప్పాడు. అయితే తాను నటించే చిత్రాలతో తనను గుర్తుంచుకోవాలనే ప్రయత్నం మాత్రం చేస్తానని తెలిపాడు. ఒక నటుడిగా కంటే ఒక నిజాయతీ గల మనిషిగా తనను గుర్తించాలని కోరుకుంటున్నట్టు చెప్పాడు. ఎమోషన్స్ తో కూడిన నిజాయతీ గల వ్యక్తిగా తనను గుర్తిస్తే చాలని తెలిపాడు.

# పృథ్వీరాజ్‌ను వదిలి షారూఖ్‌కు అవార్డా

## జాతీయ చలనచిత్ర అవార్డులపై విమర్శలు



జాతీయ చలన చిత్ర పురస్కారాల జాబితాలో ఉత్తమ నటుడి ఎంపికపై విమర్శలు వస్తూనే ఉన్నాయి. 2023లో విడుదలైన సినిమాలకు గాను ఉత్తమ నటుడుగా బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్, ఉత్తమ సపోర్టింగ్ నటుడిగా విజయ రాఘవన్, బెస్ట్ సినిమాగా భగవంత్ కేసరి సినిమాలు అవార్డ్స్ అందుకున్నాయి. అలాగే వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని విజేతలుగా ప్రకటించింది నేషనల్ అవార్డ్స్ జ్యూరీ. అయితే ఈ అవార్డ్స్ నేషనల్ జ్యూరీకి తలనొప్పులు తెచ్చింది. 2023 బెస్ట్ యాక్టర్ గా జవాన్ సినిమాకు గాను షారుక్‌కు ఈ అవార్డు ప్రకటించడం పట్ల విమర్శలు వస్తున్నాయి. అదే ఏడాదిలో మళయాళంలో పృధ్వి రాజ్ సుకుమారన్ హీరోగా ఆడు జీవితం అనే సినిమా వచ్చింది. ఈ సినిమాలో పృధ్వి రాజ్ నటనకు అవార్డు దక్కకపోవడంతో జ్యూరీపై విమర్శలు వచ్చాయి. వాస్తవంగా చూస్తే ఆడుజీవితంలో పృద్వి రాజ్ సుకుమారన్ నటన అద్భుతంగా ఉంటుంది. బ్రతుకు తెరువుకు దుబాయ్ వెళ్లిన ఓ సామాన్యుడు అక్కడ ఎడారిలో అనుభవించిన నరకం అనుభవించే క్యారక్టర్ లో పృద్వి రాజ్ అద్భుతంగా నటించాడు. ఇక జవాన్ సినిమాలో షారుక్ నటన గొప్పగా ఏమి ఉండదు. ఓ రొటీన్ రెగ్యులర్ కమర్షియాల్ సినిమాలో ఎలా ఉంటుందో అలా ఉంటుంది. ఈ విషయమై నేషనల్ జ్యూరీని ప్రశించగా జ్యూరీ సభ్యుడు ప్రదీప్ నాయర్ స్పందించారు. ఆడు జీవితంలో పృథ్వీరాజ్ సుకుమారన్ నటన ఆర్టిఫిషయల్ గా ఉంటుంది. సహజత్వ లేదని జ్యూరీ ఛైర్‌పర్సన్ అశుతోష్ గోవారికర్ తో పాటు సహా జ్యూరీ సభ్యులు పలువురు భావించడంతో పృథ్వీరాజ్ కు అవార్డు దక్కలేదని తెలిపారు. ఈ వ్యాఖ్యలపై నెటిజన్స్ ఫైర్ అవుతున్నారు. స్వప్రయోజనాల ముందు ఎంతటి అద్భుతమైన నటన కనబరించిన ఇలానే ఉంటుందని కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# వార్ 2 పాట కోసం కియారా హొయలు



హృతిక్ రోషన్ హీరోగా అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో భారీ బడ్జెట్‌తో రూపొందిన 'వార్ 2' సినిమా ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధంగా ఉంది. ఎన్టీఆర్ ఈ సినిమాలో ముఖ్య పాత్రలో నటించడం వల్ల అంచనాలు భారీగా పెరిగిన విషయం తెల్సిందే. ముఖ్యంగా తెలుగు మార్కెట్‌లో వార్ 2 కి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అత్యధిక స్క్రీన్స్‌లో ఈ సినిమాను రిలీజ్ చేయడం కోసం సితార నాగవంశీ తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నాడు. వార్ 2 సినిమాలో హీరోయిన్‌గా నటించిన కియారా అద్వానీ ప్రెగ్నెన్సీ కారణంగా ప్రమోషన్స్‌కి హాజరు కాలేక పోయింది. కానీ ఆమె సోషల్ మీడియా ద్వారా తనవంతుగా వార్ 2 కి ప్రమోషన్ చేస్తూనే ఉంది. వార్ 2 లోని ఆవన్ జావన్ పాట గురించి ప్రస్తుతం చర్చ జరుగుతున్న విషయం తెల్సిందే. %ూశ్రీంశీ =ముుఎ% - స్టార్ హీరోల పాలిట స్వేచ్ఛాయుత డైరెక్టర్! హృతిక్ రోషన్‌కి జోడీగా కియారా అద్వానీ ఆవన్ జావన్ లో కియారా అద్వానీ, హృతిక్ రోషన్ కాంబో ఉంటుంది. ఇద్దరి డాన్స్‌కి ప్రేక్షకులు ఖచ్చితంగా ఫిదా అవుతారు అంటూ మేకర్స్ చెబుతున్నారు. అన్నట్లుగానే కియారా అందంతో పాటు, మేకింగ్ విజువల్స్ ఆకట్టుకుంటున్నాయి. కియారా అద్వానీ ఆవన్ జావన్ లో ఎలా కనిపించింది క్లారిటీ ఇచ్చింది. ఆ పాట కోసం ధరించిన ఔట్ ఫిట్ ను సోషల్ మీడియా ద్వారా షేర్ చేసింది. పొట్టి డ్రెస్‌లో కియారా అద్వానీ భలే అందంగా ఆకట్టుకునే విధంగా ఉంది. చాలా స్మూత్ లుక్‌లో కియారా అద్వానీ ఆకట్టుకుంది. వార్ 2 సినిమాలో కియారా బికినీ ట్రీట్ ఉండబోతున్న విషయం తెల్సిందే. బికినీ ఫోటోల ముందు ఇవి పెద్దగా ప్రేక్షకులకు నచ్చుతాయా అని కొందరు అనుమానం వ్యక్తం చేశారు. కానీ పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది. %ూశ్రీంశీ =ముుఎ% - కూలీ ఇంటర్వెల్ పై నెక్స్ట్ లెవెల్ ఎలివేషన్లు వార్ 2 తో కియారా అద్వానీ స్టార్‌డం రెట్టింపు కియారా అద్వానీ ఇండస్ట్రీలో అడుగు పెట్టినప్పటి నుంచి కష్టపడుతూ వచ్చింది. ఓవర్ నైట్‌లో కియారా స్టార్‌డం దక్కించుకోలేదు. సినిమా సినిమాకు క్రేజ్ పెరిగింది. ఆమె స్టార్‌డం పెంచుకుంటూ పోయింది. ఇప్పుడు కియారా అద్వానీ యొక్క స్టార్‌డం ముందు చాలా మంది హీరోయిన్స్ సైతం నిలబడలేని పరిస్థితి. ఆమె వార్ 2 తర్వాత మరింతగా టాప్ రేంజ్‌కి వెళ్తుందనే ఉద్దేశంతో కావాలని కొందరు ఆమెపై నెగటివ్ ప్రచారం చేస్తున్నారు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మొత్తానికి ఇండస్ట్రీలో కియారా అద్వానీ ఇలా అందంగా, నటనతో మెప్పించడం వల్ల ఎన్ని ట్రోల్స్ వచ్చినా, నెగటివ్ ప్రచారం జరిగినా కూడా తట్టుకుని నిలదొక్కుకుంటుంది. అంతే కాకుండా చాలా నమ్మకంగా ఆమె ఇండస్ట్రీలో ముందుకు సాగుతుంది. %ూశ్రీంశీ =ముుఎ% - 'విశ్వంభర'కు విత్తనం అలా! అయాన్ ముఖర్జీ దర్శకత్వంపై నమ్మకం వార్ 2 సినిమా విషయానికి వస్తే మరో వారం రోజుల్లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఎన్టీఆర్ మొదటి సారి హిందీ సినిమాను చేయడంతో పాటు, హృతిక్ రోషన్ వంటి సూపర్ స్టార్‌తో స్క్రీన్ ను షేర్ చేసుకోవడం వల్ల అంచనాలు భారీగా పెరుగుతున్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా అయాన్ ముఖర్జీ ఈ సినిమాను రూపొందించాడని ట్రైలర్ ను చూస్తే అర్థం అవుతుంది. టీజర్‌కి నెగటివ్ టాక్ వచ్చినప్పటికీ, ట్రైలర్ వచ్చిన తర్వాత మొత్తం పరిస్థితి మారిపోయింది. సినిమాకు అడ్వాన్స్ బుకింగ్ షురూ అయ్యాయి. అయితే రజనీకాంత్ కూలీ సినిమా వల్ల ఈ సినిమాకు చాలా పెద్ద డ్యామేజీ ఉండే అవకాశం ఉందని బాక్సాఫీస్ వర్గాల వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఓపెనింగ్ విషయంలో కూలీ ని వార్ 2 బీట్ చేస్తుందనే నమ్మకంను హృతిక్, ఎన్టీఆర్ ఫ్యాన్స్ వ్యక్తం చేస్తున్నారు.